




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక :113 | పేజీలు : 8




## ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు

- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం
- ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా పీవీ మోహన్ నియామకం
- ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్



## అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!
- ఉత్తరాఖండ్, గోవా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో జనగణన షెడ్యూల్ రిలీజ్
- 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు నిర్వహణ
- వచ్చే ఏడాదే 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

# ఫ్యూచర్ సిటీలో మెగా ప్రాజెక్ట్



- తెలంగాణకు భారీ డేటా సెంటర్.. రూ.70 వేల కోట్ల పెట్టుబడి!
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లు
- తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం
- తెలంగాణలో ఓపెన్ ఏఐకు అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకం
- తెలంగాణను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంలో.. భారీ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి
- టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ వంటి సంస్థల భారీ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి

హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు మరో అడుగు పడింది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడితో.. 1 గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ సమీపంలోని.. కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో.. తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం - మిగతా3లో




# కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

- ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు
- కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది
- కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదు
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం

సురేఖ ఎపిసోడ్, కేబినెట్ విస్తరణపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణలో కేబినెట్ విస్తరణ అంశం, కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కేబినెట్ విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారం జరుగుతుందని తెలిపారు. మీడియా చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి - మిగతా3లో



## మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం
- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైంది
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యం
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్
- అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, వసతులపై స్పీకర్, మండలి ఛైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం
- సభ్యులు కోరిన సమాచారం త్వరగా అందించాలని స్పీకర్ ఆదేశం – భద్రతా ఏర్పాట్లపై ఆరా
- సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు




హైదరాబాద్

సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, - మిగతా3లో



## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- 'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'
- 'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'
- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన
- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

# ఇక సిరిసిల్ల, సిద్ధిపేటలపై దండయాత్రే

- సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- వచ్చేసారి కూడా తెలంగాణలో ఇందిరమ్మ పాలన వస్తుంది.
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే
- నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం
- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నకిరేకల్‌లోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్
- ప్రజాపాలన పోవాలి పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారు
- తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం



హైదరాబాద్

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్ధిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి - మిగతా3లో

# సెప్టెంబర్ 10న టిజిఈజెఎసి హైదరాబాద్ లో మహాధర్నా విజయవంతం చేయాలి.

**హామీల అమలుకై మహాధర్నా కు ముందే**

**ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలి...**

**ఆర్యుపిపిటిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్**



**జగిత్యాల, సెప్టెంబర్05 అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్,** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు టిజిఈజెఎసి ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ చేపట్టే మహాధర్న గోడపత్రికను టిజిఈజెఎసి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్యుపిపిటిఎస్) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ గత 32 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ, బకాయి బిల్లులు, ఈహెఎస్, హెల్త్ కార్డులు, ఉద్యోగుల ఆర్థిక--ఆరోగ్య భద్రత తదితర సమస్యలకు పరిష్కారం చూపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన నెల మొదటి తేదీకే జీతాలు అనేది అన్ని సమస్యలకు పరిష్కారం కాదని, పెండింగ్ డీఏల చెల్లింపు, పీఆర్సీ అమలు వంటి హామీలను నెరవేర్చాలని, గతంలో ఉద్యోగ ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ఎదుర్కొన్న పరిణామాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగుల సహనాన్ని బలహీనతగా భావించవద్దని హెచ్చరించారు. ఆగస్టు 27న జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన ధర్నాలకు భారీ స్పందన లభించగా, సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో మహాధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సిద్ధమవుతున్నాయని, మహాధర్నాకు ముందే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యోగ సంఘాల నాయకులతో నేరుగా చర్చలు జరిపి, సమస్యలను విని, కాలపరిమితితో కూడిన పరిష్కార కార్యాచరణను ప్రకటించాలని, ఉద్యోగులతో యుద్ధం కాదు.. సంభాషణ కావాలి. ఉద్యోగులు ప్రభుత్వానికి శత్రువులు కాదు.. ప్రభుత్వ విజయానికి ఉద్యోగులే బలం" అని అన్నారు. సెప్టెంబర్ 10న జరిగేది ఉద్యోగుల మహాధర్నానా? లేక సమస్యల పరిష్కారంతో విజయోత్సవ సభనా? అనేది ప్రభుత్వ నిర్ణయంపైనే ఆధారపడి ఉందని, గౌరవ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జనరల్ సెక్రటరీ కందుకూరి రవి రవిబాబు, టిఎన్జివో ఎడ్మేషన్ ఫోరం జిల్లా శాఖ అధ్యక్షులు కైతోజు సుగుణాకర్, ఫైనాన్స్ సెక్రటరీ సాహేద్ బాబు, కోకన్వినర్ యండి వకీల్, టిజిఈజెఎసి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి నిలువెత్తు నిదర్శనం గణేష్ కందగట్ల

**రఘునాథపల్లి/ అక్షర రేఖ ) సెప్టెంబర్5:** రఘునాథపల్లి మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న కందగట్ల గణేష్ ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ అవార్డు, విద్యాశాఖ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ఉమ్మడి వరంగల్ జిల్లా లయన్స్ క్లబ్ టీచర్ అవార్డ్, ఎమ్.వి.రావు ఫౌండేషన్ సర్వేపల్లి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, టీచర్స్ హబ్ ఇండియా గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డు గణేష్ అందుకోనున్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఆంగ్ల ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న గణేష్ కందగట్ల విద్యారంగంలో పలు పురస్కారాలు అందుకున్నారు. 1995లో సీనియర్ ఉపాధ్యాయుడు వీరగాని భాస్కర్ ప్రోత్సాహంతో పత్తిపాకలోని రవీంద్రభారతి విద్యాలయంలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా తన వృత్తి ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల్లో 19 ఏళ్ల పాటు సేవలందించారు. 2014లో తెలంగాణ ప్రభుత్వ మోడల్ పాఠశాలలో పీజీటీ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా నియమితులైన గణేష్ తొలుత జఫర్‌గఢ్ మోడల్ పాఠశాలలో విధులు నిర్వహించారు. 2024లో వెల్ది మోడల్ పాఠశాలకు బదిలీ అయ్యారు. తన 31 ఏళ్ల బోధనా ప్రస్థానంలో ఆంగ్ల సబ్జెక్టులో తన విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధిస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను విమర్శించడం కంటే వారిని ప్రోత్సహిస్తూ, స్నేహపూర్వక వాతావరణంలో బోధించడం ఆయన విధానంగా కొనసాగుతోంది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అవసరమైన సందర్భాల్లో సహాయం అందించడంతో పాటు, కొంతమంది విద్యార్థుల పరీక్ష రుసుములను కూడా స్వయంగా చెల్లించారు. విద్యార్థులతో పాటు తోటి ఉపాధ్యాయులకు విద్యా, వ్యక్తిత్వ వికాస అంశాల్లో సూచనలు అందిస్తున్నారు. ఇతర విద్యాసంస్థల్లోనూ ప్రేరణాత్మక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రపంచ ఉపాధ్యాయుల పరస్పర మార్పిడి వేదికలో క్రమం తప్పకుండా ప్రసంగిస్తూ తన బోధనా అనుభవాలను పంచుకుంటున్నారు. చెట్లు, మొక్కలపై ఆసక్తి కలిగిన గణేష్ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మొక్కలు నాటుతున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో 20కి పైగా పురస్కారాలు అందుకున్నారు. వీటిలో తాపస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2023, జరధర రాష్ట్ర సృజనాత్మక ఉపాధ్యాయ పురస్కారం 2025, చెన్నైలోని అమేటీ విశ్వవిద్యాలయం అందించిన గురురత్న జీవితకాల సాఫల్య పురస్కారం 2026 ముఖ్యమైనవి. పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆంగ్ల భాషా బోధన, ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి తదితర అంశాల్లో గణేష్ తన సేవలను కొనసాగిస్తున్నారు. బోధనేతర పనుల్లో కూడా తను నీకేం సాయం చేస్తూనే ఉంటారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన 31 ఏళ్ల బోధనా ప్రస్థానం, పురస్కారాలు,



విద్యార్థుల పట్ల ఆయన అనుసరిస్తున్న బోధనా విధానం ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## ఆత్రేయపురం బ్రదర్స్' చిత్రీకరణ పూర్తి



శ్రీనివాస్ గవిరెడ్డి, సన్నీ పత్సా, గీత్ సాయిని, నేహా పఠాన్, రాజీవ్ కనకాల, శివాజీ రాజా, అన్నపూర్ణమ్మ, దేవి ప్రసాద్, రజిత, ప్రభావతి, హరితేజ, రఘు బాబు, శ్రీనివాస రెడ్డి, ప్రవీణ్, సిద్ధార్థ్ గొల్లపూడి, భద్రం, అరుణ్ దలై, నవీన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఆత్రేయపురం బ్రదర్స్'. ఈ సినిమాకి రాజేష్ జగన్నాథం రచన, దర్శకత్వం వహిస్తున్నారు. వా2హా సినిమాస్, ది ఫెర్వేంట్ ఇండీ ప్రొడక్షన్స్, గద్దె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యూఖ సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేష్ గద్దె, రాకేష్ గద్దె ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ను మేకర్స్ ఇచ్చారు. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన షూటింగ్ పూర్తయింది. చిత్రీకరణకు టీం గుమ్మడికాయ కొట్టేసింది. ఇక ముమ్ముందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్‌ని మెప్పించనున్నారు. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకి రమీజ్ నవీత్ ఛాయాగ్రాహకుడిగా, సంతు ఓంకార్ సంగీత దర్శకుడిగా, అనిల్ పసల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. అతి త్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నామని మేకర్స్ చెప్పారు. నటీనటులు శ్రీనివాస్ గవిరెడ్డి, సన్నీ పత్సా, గీత్ సాయిని, నేహా పఠాన్, రాజీవ్ కనకాల, శివాజీ రాజా, అన్నపూర్ణమ్మ, దేవి ప్రసాద్, రజిత, ప్రభావతి, హరితేజ, రఘు బాబు, శ్రీనివాస రెడ్డి, ప్రవీణ్, సిద్ధార్థ్ గొల్లపూడి, భద్రం, అరుణ్ దలై, నవీన్ తదితరులు. సాంకేతిక బృందం బ్యానర్స్: వా2హా సినిమాస్, ది ఫెర్వేంట్ ఇండీ ప్రొడక్షన్స్, గద్దె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాతలు: యూఖ సంజీవ్, వంగపల్లి సందీప్, వంగపల్లి సంకీర్త్, ప్రవీణ్ గద్దె, రాజేష్ గద్దె, రాకేష్ గద్దె రచన, దర్శకత్వం: రాజేష్ జగన్నాథం ఛాయాగ్రహణం: రమీజ్ నవీత్ సంగీతం: సంతు ఓంకార్ ఎడిటర్: అనిల్ పసల ప్రొడక్షన్ డిజైనర్స్: ప్రకీర్తి ఉప్పలపాటి, ధీరజ్ కాస్ట్యూమ్స్: మేఘన ఎఖీశ: దాత్య విజువల్స్ పీఆర్వో: సాయి సతీష్

## జ్యోతి హైస్కూల్ ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.

**గురువు చూపిన దారిలోనే... విజయ శిఖరాలకు విద్యార్థి ప్రయాణం!**

**గురువు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు...**

**విద్యార్థి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మార్గదర్శి.**

**గురువు అంటే తన శిష్యులను అంధకారంలో నుండి వెలుగులోకి తీసుకురావడం.**





**జగిత్యాల,సెప్టెంబర్05, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జ్యోతి హైస్కూల్ ఐఐటీ ,నీట్ అకాడమీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను స్వీకరించి తరగతులను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ఉపాధ్యాయుల ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రదర్శించిన మూకాభినయ నాటిక అందరినీ ఆలోచింపజేసింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు మాట్లాడుతూ, "గురువు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు... విద్యార్థి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మార్గదర్శి. ""గురుబ్రహ్మ... గురు విష్ణు...గురుదేవో మహేశ్వరః.. గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువే నమః...గురువు అంటే బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒక్కటై జన్మించిన రూపం అంటే సాక్షాత్తు ఆ పరబ్రహ్మ స్వరూపమే.అంతే కాకుండా... మాతృదేవోభవ,పితృదేవోభవ,ఆచార్యదేవోభవ అంటూ తల్లిదండ్రుల తరువాత స్థానాన్ని గురువుకు ఇచ్చి సమాజంలో గౌరవిస్తున్నారు... "గు"అంటే అంధకారాన్ని లేదా అజ్ఞానాన్ని,"రు"అంటే నశింపచేయుట లేదా నిరోధించుట అని అర్థము...అంటే గురువు తన శిష్యులను అంధకారంలో నుండి వెలుగులోకి తీసుకురావడం... నేటి బాలలను రేపటి తరం భవిషత్తు నిర్దేశకులుగా తీర్చిదిద్దే గొప్పబాధ్యతఉపాధ్యాయులది.. మనం టీచర్స్ డేజరుపుకోవడానికి కారణం వివరిస్తూమనదేశమొట్టమొదటిఉపరాష్ట్రపతి,రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును ఉపాధ్యాయుల దినోత్సవంగాజరుపుకుంటున్నాము. ఆయన రాష్ట్రపతిగా వున్నప్పుడు కొందరు శిష్యులు, మిత్రులు పుట్టినరోజును జరపటానికి వచ్చారు అప్పుడు ఆయన,నా పుట్టిన రోజును వేరుగా జరిపే బదులు,దానిని ఉపాధ్యాయ దినంగా నిర్వహిస్తే నేను ఎంతో గర్విస్తాను అని చెప్తారు 1962 నుండి మనం విద్యార్థులు ఉపాధ్యాయుల సంబంధ బాంధవ్యాలకు గుర్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవటం ఆనవాయితీగా వస్తోంది.గురువు ఇచ్చే జ్ఞానం, విలువలు జీవితాంతం విద్యార్థికి తోడుగా నిలుస్తాయి" అనిఅన్నారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజితా మేడమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ చేతుల మీదుగా 'ముగ్గురు కోతులు' చిత్రం నుంచి 'తిడుతున్నా కొడుతున్నా' అంటూ సాగే లవ్ సాంగ్ రిలీజ్



జీఎస్ఆర్ క్రియేషన్స్ సమర్పణలో స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్ సహ సమర్పణలో శోభారాణి గరిమెల్ల నిర్మాణంలో కార్తీక్ గరిమెల్ల తెరకెక్కించిన చిత్రం 'ముగ్గురు కోతులు'. ఈ మూవీలో తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్ ముఖ్య పాత్రల్ని పోషించగా. వర్షిక పాశం హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'ముగ్గురు కోతులు' టైటిల్ సాంగ్ అందరినీ మెప్పించింది. ఇక తాజాగా ఈ సినిమా నుంచి ఓ ప్రేమ గీతాన్ని విడుదల చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ ఈ చిత్రం నుంచి 'తిడుతున్నా కొడుతున్నా' అనే పాటను రిలీజ్ చేశారు. అనంతరం చిత్ర యూనిట్ కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఎస్. సుహాస్ బాణీ, జగదీష్ సాహిత్యంతో పాటుగా చైతన్య, లాస్య గాత్రం ఈ పాటను వినసొంపుగా మార్చాయి. ఇక ఈ లిరికల్ వీడియోని గమనిస్తే హీరో, హీరోయిన్.. లవ్ ట్రాక్ సినిమాకి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచేట్టు కనిపిస్తోంది. విజువల్స్ ఎంతో ప్లెజెంట్‌గా అనిపిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాకి ఎస్. సుహాస్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ మూవీకి రాజ్ నోముల కెమెరామెన్‌గా, జమీర్ షేక్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. మున్ముందు మరిన్ని అప్డేట్‌లతో ఆడియెన్స్‌ని అలరించేందుకు టీం రెడీగా ఉంది. నటీనటులు : తేజ కొండపల్లి, గణేష్ బొడ్డ, దేవాన్ష్, వర్షిక పాశం తదితరులు సాంకేతిక బృందం సమర్పణ : జీఎస్ఆర్ క్రియేషన్స్ సహ సమర్పణ : స్కై ఫ్లేర్ నెట్‌వర్క్స్ నిర్మాత :శోభారాణి గరిమెల్ల దర్శకుడు :కార్తీక్ గరిమెల్ల కెమెరా :రాజ్ నోముల సంగీతం :ఎస్. సుహాస్ ఎడిటింగ్ :జమీర్ షేక్ పీఆర్వో : సాయి సతీష్

## శ్రీ చైతన్య లో ఘనంగా ఇన్వెస్టియేటర్ సెర్మని వేడుకలు.



**జగిత్యాల, సెప్టెంబర్05, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్యూలం రెండవ బ్రాంచ్ లో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలు ఘనంగా జరిగాయి.. వివిధ విభాగాలలో కెప్టెన్ వైస్ కెప్టెన్ లుగా ఎన్నికైన విద్యార్థులను జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వారిని వివిధ రంగాలలో నేర్పరులుగా చాలా మంచి పరిణామం. వారి యొక్క క్రమశిక్షణను , చదువును సామాజిక స్పృహ లాంటివి నేర్పే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం మరియు బాల్యం నుండే వారిలో నాయకత్వ లక్షణాలు అలవర్చడం చాలా మంచి పరిణామం అని అందువలన విద్యార్థులలో బాధ్యత మరియు ప్రశ్నించే తత్వం సృజనాత్మకత పెరుగుతాయని ఈ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థ కు అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, హై స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు ,రెండవ బ్రాంచ్ ప్రిన్సిపాల్ సారిక, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రదీప్, సీనియర్ ఉపాధ్యాయురాలు వనిత పి ఈ టి మమత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**జగిత్యాల, సెప్టెంబర్05, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణములో 2026 సెప్టెంబర్05 శనివారం రోజు న ఐ డి ఓ సి లో వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా పండితులు నలుగురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.వారిలో జనుమంచి నర్సయ్య, గాజుల మహేందర్, మహ్మద్ హమీదుల్లాఖాన్, వల్లంపట్ల గిరీష్ కుమార్ లను ఆర్ యు పి పి నాయకులు జగిత్యాల జిల్లా అధ్యక్షులు కట్కం నరేందర్ , ప్రధాన కార్యదర్శి చందా సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు అన్యారంభట్ల సూర్యనారాయణ , రాష్ట్ర బాధ్యులు దండె రాజేందర్, జిల్లా బాధ్యులు, మండల బాద్యులు, పండిత మిత్రులు వీరిని అభినందించారు.అలాగే ఈ సందర్భంలో హిందీ ఉపాధ్యాయులు నలుగురికి జిల్లా స్థాయి అవార్డు రావడం వలన వీరిని కూడా అభినందించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన చలో హైదరాబాద్ పోస్టర్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జేఏసీ ఆధ్వర్యంలోఈ నెల 10వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ పిలుపునివ్వడం జరిగినది. చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆర్.అశోక్ కుమార్, వెంకటరామయ్య శెట్టి ,శ్రీనివాస్ రెడ్డి,వీరేశప్ప ,శ్రీరాముడు,కృష్ణ, వెంకటస్వామి, ఉద్యోగులు, మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# నా జన్మభూమి స్టేషన్ ఘన్‌పూర్..నా కర్మభూమి జనగామ..!









**జనగామను వీడే ప్రసక్తే లేదు..ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నా**

**జనగామ కోసం జీవితాంతం పోరాడుతా**

**..మీ ఆశీర్వాదంతో ఇక్కడే ఉంటా**

**కాంగ్రెస్ 6 గ్యారంటీలు..420 హామీలు ఏమయ్యాయి?**

**రూ.2,500 మహిళల ఖాతాల్లో ఎప్పుడు వేస్తారు?**

**రూ.4 వేల పింఛన్ హామీ ఏమైంది?**

**రైతులకు నీళ్లు, కరెంట్, యూరియా కూడా దొరకడం లేదు**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి**

**రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీత**

**కదం తొక్కిన మహిళలు, విద్యార్థులు,**

**రైతులు.. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ధ్వజం**

**హామీలను అమలు చేసే వరకు ప్రజల**

**పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆగదు..**

**జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జనగామ(అక్షర రేఖ) సెప్టెంబర్:05** నేను పుట్టిన భూమి నా జన్మభూమి స్టేషన్ ఘన్‌పూర్..నా కర్మ భూమి జనగామ. రాజకీయాల్లో ఉన్నంతకాలం, నాకు అవకాశం ఉన్నం తకా లం మీ ఆశీర్వాదంతో జనగామలోనే ఉంటా..ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నా.. ఇక్కడే ఉంటా..జనగామను నేను చస్తేనే వదులుతా తప్ప వదిలే ప్రసక్తే లేదు అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి స్థానిక బస్టాండ్ వరకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ప్రారంభమైనప్పటి నుంచి బస్టాండ్ వరకు ఎటుచూసినా గులాబీ జెండాలు కనిపించాయి. జై కేసీఆర్.. జై పల్లా.. జై బీఆర్ఎస్.. వద్దురా కాంగ్రెస్ పాలన అంటూ కార్యకర్తలు, ప్రజలు నినాదాలు చేయడంతో జనగామ జిల్లా కేంద్రం మార్మోగింది. అనంతరం జనగామ చౌరస్తా వద్ద 1000 రోజుల్లో 6 గ్యారంటీలు, వంద లాది హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలను అమలు చేయకుండా మొండి వైఖరితో వ్యవహ రిస్తోందని నిరసిస్తూ బీఆర్ఎస్ జనగామ నియోజకవర్గం ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థులతో కలిసి మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ కార్డును ప్రజలు దాచుకోవాలని అప్పట్లో భట్టి విక్రమార్క, రేవంత్ రెడ్డి చెప్పారు. 100 రోజుల్లో హామీలను అమ లు చేస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి వచ్చి హామీల వివరాలు చెబుతా మని అన్నారు. మరి ఆ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా? అని ప్రశ్నించారు. ప్రతి నెలా ఆడబిడ్డల ఖాతాల్లో రూ.2,500 జమ చేస్తామని ఎన్ని కల సమయంలో చెప్పారు. వచ్చే నెల మొదటి తేదీ నుంచే ఇస్తామని హామీ ఇచ్చారు. మరి వేశారా అక్కా రూ.2,500? ఇంతకాలం అయినా మహిళల ఖాతాల్లో ఆ డబ్బులు ఎందుకు పడలేదు? అని పల్లా ప్రశ్నించారు. మహిళలకు స్కూటీలు ఇస్తామని, కల్యాణలక్ష్మి కింద తులం బంగా రం, రూ.1 లక్ష ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ నెల రూ.2 వేల పింఛన్ వస్తోంది..వచ్చే నెల నుంచి రూ.4 వేల పింఛన్ ఇస్తామని చెప్పారు. మరి ఇచ్చారా అక్కా రూ.4 వేలు? ఎంత తీయగా చెప్పారు..ఎంత బెల్లం పూసిన మాటలు చెప్పారు. కానీ పింఛ న్ మాత్రం రూ.2 వేల దగ్గరే ఉంది. వికలాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని, రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది అని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేల సంఖ్యలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించామని పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం అరకొర నోటి ఫికేషన్లతో నిరుద్యోగులను మోసం చేస్తోందని ఆరోపించారు. పోలీసు శాఖలో 20 వేల ఉద్యోగాలు, డీఎస్సీ ద్వారా 50 వేల ఉపా ధ్యాయ ఉద్యోగాలు, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు, కళాశాలల యాజమాన్యా లు, అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఈ అంశంపై శాసనసభలో బీఆర్ఎస్ తరఫున గట్టిగా పోరాడుతామని స్పష్టం చేశారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభు త్వం ఆ హామీని కూడా అమలు చేయడం లేదని పల్లా గారు విమర్శిం చారు. బాణాపూర్ ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 550 ఇళ్ల విషయంలో కూడా పేదలకు న్యాయం చేయకుండా సమస్య లు సృష్టిస్తున్నారని ఆరోపించారు. బాణాపూర్‌లో నిర్మించిన ఇళ్ల విషయంలో పేదలకు న్యాయం జర గాలి. వేలాది మంది లబ్ధిదారులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. అవసరమైతే కలెక్టరేట్‌ను ముట్టడించి పేదల పక్షాన పోరాడ తామని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా పథకం ద్వారా రైతు కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. రైతు కుటుంబంలో ఎవరైనా చనిపోతే 10 రోజుల్లోనే రూ.5 లక్షల రైతు బీమా అందేలా కేసీఆర్ ప్రభుత్వం వ్యవస్థను ఏర్పాటు చేసింది. 1.85 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు ఈ పథకం ద్వారా అండగా నిలిచామన్నారు. రైతుబంధు పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు నిధుల ను సక్రమంగా అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బచ్చన్నపేట గుడి చెరువు, తపాస్ పల్లి రిజర్వాయర్‌ను నింపి 26 గ్రామాలకు సాగునీరు అందించాం.. గండిరామారం, చీటకోడూరు, తపాస్‌పల్లి తదితర రిజర్వాయర్లు, చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసింది. ప్రస్తుతం బచ్చన్నపేట, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి ప్రాంతాల్లో రైతులు నీళ్లు, కరెంట్, యూరియా, రైతుబంధు, రైతుబీమా కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటలను కొనుగోలు చేయ డంలోనూ, బోనస్ అందించడంలోనూ ప్రభుత్వం విఫలమైంది.. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అనేక ప్రాంతాల్లో రోజుకు 5 నుంచి 6 గంటలు కూడా సక్రమంగా కరెంట్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. రైతులకు నీళ్లు కావాలి.. నీళ్లు రావాలంటే కరెంట్ కావాలి. కరెంట్ లేకుండా రైతులు పంటలు ఎలా పండించాలి? ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల విద్యుత్ ఎక్కడ? అని ప్రశ్నించారు. జనగామ జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ కాలేజీ, పెద్దాసుపత్రి, దేవాదుల నీటిని జనగామకు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే.. జనగామను జిల్లా చేసినందుకా కేసీఆర్ రాజీనామా చేయాలి? మెడికల్ కాలేజీ ఇచ్చినందుకా? పెద్ద ఆసుపత్రి కట్టించినందుకా? జనగా మలోని 80 శాతం ప్రాంతాలకు దేవాదుల నీళ్లు అందించినందుకా? బచ్చన్నపేట గుడి చెరువుతో పాటు 250 చెరువులను నింపినందుకా కేసీఆర్ రాజీనామా చేయాలి? అని ప్రశ్నించారు. ప్రజలు ఐదేళ్ల పాటు పాలించమని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఆ ప్రభుత్వంపైనే ఉంది. ప్రతి పనికి గత ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని హితవు పలికారు. జనగామ ప్రజలతో తనకు విడదీయరాని అనుబంధం ఉంది. జనగామలోని 277 పోలింగ్ బూత్‌లు, 131 గ్రామాలు, 42 వార్డు లు, 8 మండలాలు, 2 పట్టణాల్లో తనకు ఆశీర్వాదం అందించిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. నేను పుట్టిన భూమి నా జన్మభూమి స్టేషన్ ఘన్‌పూర్.. నా కర్మ భూమి జనగామ. రాజకీయాల్లో ఉన్నంతకాలం, నాకు అవకాశం ఉన్నం తకాలం మీ ఆశీర్వాదంతో జనగామలోనే ఉంటా. ఇక్కడే ఇల్లు కట్టుకుం టున్నా.. ఇక్కడే ఉంటా.. జనగామను నేను చస్తేనే వదులుతా తప్ప వదిలే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం, స్కిల్ యూనివ ర్సిటీ పేరుతో పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీయడం సరికాద న్నారు. విద్యార్థులు, మహిళలు, రైతులు, నిరుద్యోగుల సమస్యల పరి ష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మహాధర్నాను విజయవంతం చేసిన మహిళలు, అక్కచెల్లెళ్లు, విద్యార్థులు, రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కదం తొక్కారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి అని పిలు పునిచ్చారు.

## ఈ నెల 10న చలో హైదరాబాదు

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.రమేష్**



**జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 05 (అక్షర రేఖ) :** ఈనెల 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన చలో హైదరాబాద్ పోస్టర్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జేఏసీ ఆధ్వర్యంలోఈ నెల 10వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్ పిలుపునివ్వడం జరిగినది. చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆర్.అశోక్ కుమార్, వెంకటరామయ్య శెట్టి ,శ్రీనివాస్ రెడ్డి,వీరేశప్ప ,శ్రీరాముడు,కృష్ణ, వెంకటస్వామి, ఉద్యోగులు, మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## బీఆర్ఎస్ ప్రలోభాలకు కాంగ్రెస్ కార్యకర్తలు లొంగరు..

**లక్ష్మణ్ బాబు, బడే నాగజ్యోతి మీ డ్రామాలను ఆపండి..**

**ఒక్కరికి కండువా కప్పితే.. మేము వందల మందికి కండువా కప్పిస్తాం: పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట సెప్టెంబర్ 05 అక్షర రేఖ న్యూస్** బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలు, మాయమాటలు చెప్పినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ స్పష్టం చేశారు. గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు లకావత్ ఈర్యను బీఆర్ఎస్ నాయకులు మభ్యపెట్టి కండువా కప్పడం రాజకీయ డ్రామా తప్ప మరొకటి కాదన్నారు. మధ్యాహ్నం బీఆర్ఎస్ కండువా కప్పుకున్న ఈర్య, అదే రోజు సాయంత్రానికి తిరిగి కాంగ్రెస్ కండువా కప్పుకోవడం చూస్తే బీఆర్ఎస్ నాయకుల ప్రలోభాల అసలు స్వరూపం అర్థమవుతుందని అన్నారు. "మీరు ఒక్కరికి కండువా కప్పితే.. మేము వందల మందికి కాంగ్రెస్ కండువా కప్పిస్తాం. మా కార్యకర్తల ఆత్మగౌరవాన్ని ప్రలోభాలతో కొనలేరు. కాంగ్రెస్ పార్టీని వీడే పరిస్థితి మా కార్యకర్తలకు లేదు" అని వెంకటకృష్ణ అన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు బడే నాగజ్యోతి మా కాంగ్రెస్ కార్యకర్తలను మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని, ముఖ్యంగా లక్ష్మణ్ బాబు మరియు బడే నాగజ్యోతి తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే కాంగ్రెస్ శ్రేణులు తగిన రీతిలో సమాధానం చెబుతాయని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉన్నారని, ప్రజల కోసం పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు చింత క్రాంతి, గణపాక సుధాకర్, కాడబోయిన రవి, గ్రామ అధ్యక్షులు భూక్య శ్రీను, ఉపసర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ భూక్య సుక్య, రాజాలు, హరి, శ్రీను, శ్రీశైలం, సంపత్, రవీందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.


## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**ఉపాధ్యాయులకు సన్మానం**




**తరిగొప్పుల (అక్షర రేఖ) సెప్టెంబర్:05** నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తరిగొప్పుల మండలం సోలీపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు గుల్లపెల్లి పద్మజ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా ఇటీవల పాఠశాల నుంచి పదవి విరమణ పొందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయలు నిర్మల రాములు గారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ అత్యున్నత స్థాయికి చేరుకొని ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని వివరించడం జరిగింది అదేవిధంగా అమ్మానాన్న తర్వాత విద్యార్థులను అత్యధికంగా ఇష్టపడేది ఉపాధ్యాయులే అని తెలియజేయడం జరిగింది అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాములు సార్ గారు విద్యార్థులకు చికెన్ తో తిది భోజనం పెట్టించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిరిమల్ల పద్మావతి బోనగాని సారంగపాణి బృంగి కార్తీక్ అంగన్వాడి ఉపాధ్యాయలు మంజుల, , రవీనా మరియు తల్లిదండ్రులూ పాల్గొన్నారు

## కొత్తపల్లి స్వయంభూ వెంకటేశ్వర స్వామి (చిన్నగుట్ట) సన్నిధిలో గిరిప్రదక్షిణ



**కొత్తపల్లి, కరీంనగర్ జిల్లా: అక్షర రేఖ న్యూస్** కొత్తపల్లి స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో పవిత్ర గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 7, 2026 సోమవారం ఉదయం 7:15 గంటలకు నిర్వహించనున్నట్లు శ్రీ వెంకటేశ్వర దేవాలయ ట్రస్టు మరియు కొత్తపల్లి పట్టణ ప్రజలు తెలిపారు. శ్రీ శ్రీ సచ్చిదానంద ఆశ్రమం, రామాలయం, కొత్తపల్లి వద్ద నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభం కానుంది. శ్రావణమాస కృష్ణపక్ష ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు స్వామివారి కృపాకటాక్షాలను పొందుతూ గిరిప్రదక్షిణలో పాల్గొని ఆధ్యాత్మిక శక్తిని, భక్తి భావాన్ని అనుభవించాలని నిర్వాహకులు కోరారు. గిరిప్రదక్షిణ సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండడంతో భక్తులందరూ ఎలాంటి ఇబ్బంది లేకుండా పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు సహా భక్తులందరూ కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిప్రదక్షిణలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం పులిహోర ప్రసాదం మరియు మంచినీటి సదుపాయాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిరిప్రదక్షిణలో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని స్మరిస్తూ, ఆధ్యాత్మిక వాతావరణంలో గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని పిలుపునిచ్చారు. ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం పూజ్య గురువులు శ్రీ సురేష్ ఆత్మారామ్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కరీంనగర్, కొత్తపల్లి పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గిరిప్రదక్షిణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ట్రస్టు మరియు కొత్తపల్లి పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండ గోపాల్ రెడ్డి, బండ కిషన్ రెడ్డి,నరహరి నారాయణ రెడ్డి, పెద్ది కొమురయ్య (కుమార్), బోగ సుదర్శన్, ముత్యం గణపతి, పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, సామల శ్రీనివాస్, బూస శంకర్, మందల నారాయణ రెడ్డి, లెంకల రాజభాస్కర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయుల కృషి

**ఎంఈఓ ఆర్.అశోక్ కుమార్**



**జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 05 (అక్షర రేఖ) :** విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు తమ వృత్తిరీత్యా ఎంతో కృషి చేస్తున్నారని ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు. అలంపూర్ పట్టణంలోని టిఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అలంపూర్ పట్టణంలో సెప్టెంబర్ 5 తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగినది. మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలో విశిష్ట సేవలు అందించిన 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ వారి జీవితాలను ఉన్నతంగా తీర్చి దిద్దడానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం దాతల సహకారంతో చాలా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. రిటైర్డ్ తెలుగు పండితులు వెంకటరమణ శెట్టి మాట్లాడుతూ... సమాజంలో విద్యార్థులను తీర్చిదిద్దేది కేవలం ఉపాధ్యాయులే అని అన్నారు. భవిష్యత్తులో ప్రయోజకులు కావడానికి ఏదో ఒక వ్యక్తిని చేపట్టి దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి కృషి చేయడానికి కూడా ఉపాధ్యాయులు మూలాధారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి రమేష్, తపస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి, దాతలు వెంకటరమయ్యాశెట్టి, భగీరథ రెడ్డి, పిండి జయరాములు,నారాయణ రెడ్డి, సుజాత,మొదలైన దాతలు పాల్గొనడం జరిగింది.అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జాఫరుల్లా జిహెచ్ఎం, వెంకట రమణారెడ్డి, శ్రీధర్ , రాజు, శ్రీదేవి, ఫర్జానా బేగం, అసిఫా బేగం, సాజిద, జ్యోత్స్నా దేవి, కుసుమ, డి వెంకటరాముడు, రామసుబ్బయ్యలను శాలువా, మెమెంటుతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండలములోని ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు,ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 5** నూతన గృహప్రవేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకటరమణ , వెల్పుల మురళి ,మురళి కృష్ణ పంది రాజు గౌడ్ , దుర్గ , భరత్ తివారీ తదితరులు పాల్గొన్నారు

# అండాశయ క్యాన్సర్..
# చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయొద్దు!

'నిరంతర కడుపు ఉబ్బరాన్ని సాధారణ గ్యాస్‌గా భావించకండి..
అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోండి"
మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన
అఅవసరం ఉంది డా. దీప్తి దండమూడి

**నాగారం, సెప్టెంబర్ 05, అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** మహిళల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యల్లో అండాశయ క్యాన్సర్ ఒక ముఖ్యమైన సవాలుగా నిలుస్తోందని, ప్రారంభ దశలో దీని లక్షణాలు సాధారణ ఆరోగ్య సమస్యలను పోలి ఉండటంతో చాలాసార్లు ఆలస్యంగా గుర్తించే పరిస్థితి ఏర్పడుతోందని సీనియర్ ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు, లాపరోస్కోపిక్ సర్జన్, కాస్మెటిక్ గైనకాలజీ నిపుణురాలు డా. దీప్తి దండమూడి తెలిపారు. మహిళలు తమ శరీరంలో చోటుచేసుకునే అసాధారణ మార్పులను గమనిస్తూ, అవి నిరంతరంగాకొనసాగుతున్నప్పుడు వైద్యులను సంప్రదించాలని ఆమె సూచించారు. డా. దీప్తి దండమూడి మాట్లాడుతూ అండాశయ క్యాన్సర్ అంటే ఏమిటి? అండాశయాల్లోని కణాలు అసాధారణంగా పెరగడం వల్ల ఏర్పడే క్యాన్సర్‌ను అండాశయ క్యాన్సర్ అంటారు. ప్రారంభ దశలో దీనికి ప్రత్యేకంగా కనిపించే లక్షణాలు లేకపోవచ్చు. కనిపించే లక్షణాలు కూడా అజీర్తి, గ్యాస్, సాధారణ పొత్తికడుపు సమస్యలను పోలి ఉండటంతో మహిళలు వాటిని పెద్దగా పట్టించుకోకపోవచ్చు. అందువల్ల శరీరంలో కొత్తగా ఏర్పడిన, తరచుగా పునరావృతమయ్యే లేదా నిరంతరంగా కొనసాగే మార్పులను నిర్లక్ష్యం చేయకపోవడం ముఖ్యం. అండాశయ క్యాన్సర్‌లో ముఖ్యమైన హెచ్చరిక సంకేతాలు ఏమిటి? మహిళలు ప్రధానంగా ఐదు రకాల లక్షణాలపై దృష్టి పెట్టాలి. మొదటిది -- నిరంతర కడుపు ఉబ్బరం: తరచుగా కడుపు ఉబ్బినట్లు అనిపించడం లేదా పొట్ట పరిమాణం పెరిగినట్లు కనిపించడం.రెండోది -- పొత్తికడుపు లేదా కటిభాగంలో నొప్పి: తరచుగా నొప్పి, ఒత్తిడి లేదా అసౌకర్యం కలగడం. మూడోది -- తక్కువ ఆహారంతోనే కడుపు నిండిపోవడం: సాధారణం కంటే తక్కువ ఆహారం తీసుకున్నప్పటికీ త్వరగా కడుపు నిండిన భావన కలగడం. నాలుగోది -- జీర్ణవ్యవస్థ లేదా మూత్ర విసర్జనలో మార్పులు: మలబద్ధకం, ప్రేగుల అలవాట్లలో మార్పులు లేదా తరచుగా మూత్రం రావడం వంటి సమస్యలు.ఐదోది -- అసాధారణ రక్తస్రావం: ముఖ్యంగా రుతుక్రమం ఆగిపోయిన తర్వాత కనిపించే అసాధారణ యోని రక్తస్రావాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదు.ఈ లక్షణాలు కనిపిస్తే క్యాన్సర్ ఉన్నట్లేనా? అలా అనుకోవాల్సిన అవసరం లేదు. ఈ లక్షణాలు ఉన్న ప్రతి మహిళకు అండాశయ క్యాన్సర్ ఉందని అర్థం కాదు. అనేక సాధారణ ఆరోగ్య సమస్యల వల్ల కూడా ఇలాంటి లక్షణాలు కనిపించవచ్చు. అయితే కొత్తగా ప్రారంభమైన లక్షణాలు, తరచుగా వచ్చే లక్షణాలు లేదా నిరంతరంగా కొనసాగుతున్న లక్షణాలను మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అవసరమైనప్పుడు గైనకాలజిస్ట్‌ను సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఎవరికి అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది? వయస్సు పెరగడం, కుటుంబంలో అండాశయ క్యాన్సర్ లేదా కొన్ని ఇతర క్యాన్సర్ల చరిత్ర ఉండటం, బీఆర్‌సీఏ-1, బీఆర్‌సీఏ-2 వంటి కొన్ని జన్యు మార్పులు, అలాగే లించ్ సిండ్రోమ్ వంటి వారసత్వ పరిస్థితులు అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచవచ్చు. కుటుంబంలో క్యాన్సర్ చరిత్ర ఉన్న మహిళలు తమ కుటుంబ వైద్య చరిత్రను గైనకాలజిస్ట్‌కు స్పష్టంగా తెలియజేయడం ఎంతో ముఖ్యం. అవసరాన్ని బట్టి వైద్యులు తదుపరి పరీక్షలు లేదా జన్యు సలహాను సూచించవచ్చు.ప్రతి మహిళా అండాశయ క్యాన్సర్ కోసం క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలా? లక్షణాలు లేని, సాధారణ ప్రమాద స్థాయిలో ఉన్న ప్రతి మహిళకు అండాశయ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు నిర్ధారిత సాధారణ స్క్రీనింగ్ పరీక్ష ప్రస్తుతం అందుబాటులో లేదు. అయితే ఒక మహిళకు లక్షణాలు ఉన్నప్పుడు లేదా ప్రత్యేకమైన ప్రమాద కారకాలు ఉన్నప్పుడు వైద్యుడు పరిస్థితిని బట్టి అల్ట్రాసౌండ్, రక్తపరీక్షలు లేదా ఇతర అవసరమైన పరీక్షలను సూచించవచ్చు. అందువల్ల స్వయంగా పరీక్షలు చేయించుకోవడం లేదా స్వయంగా వ్యాధిని నిర్ధారించుకోవడం కంటే, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం. మహిళలు తమ ఆరోగ్యం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?కుటుంబం, పిల్లలు, ఉద్యోగం, సామాజిక బాధ్యతలు వంటి అనేక అంశాల్లో మహిళలు నిమగ్నమై ఉంటారు. ఈ క్రమంలో చాలామంది తమ ఆరోగ్యాన్ని చివర్లో పెట్టడం జరుగుతుంది. కానీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదు.శరీరంలో సాధారణానికి భిన్నంగా కనిపించే మార్పులను గమనించాలి. ముఖ్యంగా కడుపు ఉబ్బరం, పొత్తికడుపు అసౌకర్యం, త్వరగా కడుపు నిండిపోవడం, మూత్రం లేదా మల విసర్జనలో మార్పులు, అసాధారణ



రక్తస్రావం వంటి లక్షణాలు నిరంతరంగా కొనసాగితే వైద్యులను సంప్రదించాలి."ప్రతి కడుపు ఉబ్బరం క్యాన్సర్ కాదు.. కానీ నిరంతరంగా ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు"అవగాహన భయాన్ని పెంచడానికి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునే ధైర్యాన్ని కల్పించడానికి అని డా. దీప్తి దండమూడి పేర్కొన్నారు. మహిళలు తమ శరీరాన్ని తాము అర్థం చేసుకోవడంతో పాటు, కుటుంబ వైద్య చరిత్రను తెలుసుకోవాలని,అనుమానాస్పద లేదా నిరంతర లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. మహిళలారా.. మీ ఆరోగ్యానికి సమయం కేటాయించండి మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి పునాది. అండాశయ క్యాన్సర్‌పై సరైన అవగాహన పెంపొందించుకోవడం, శరీరంలో వచ్చే మార్పులను గమనించడం, నిరంతర లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్యంపై మరింత జాగ్రత్త వహించవచ్చు."మీ శరీరాన్ని తెలుసుకోండి.. మీ కుటుంబ వైద్య చరిత్రను తెలుసుకోండి.. చిన్న సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి.. అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోండి. ఆరోగ్యంపై అవగాహనే మహిళకు నిజమైన శక్తి."అని వివరించారు--- డా. దీప్తి దండమూడి సీనియర్ ప్రసూతి ఒ స్త్రీ వైద్య నిపుణురాలు । లాపరోస్కోపిక్ సర్జన్ । కాస్మెటిక్ గైనకాలజీ నిపుణురాలు

# వెయ్యి రోజుల ప్రజాపాలనపై బీఆర్ఎస్‌ది విషప్రచారం..

**ఏటూర్ నాగారం సెప్టెంబర్ 05 అక్షర రేఖ న్యూస్** ప్రజలే ఇస్తారు సరైన సమాధానం!" "అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదు.. ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే విమర్శలు!" "మాటలతో మభ్యపెట్టే రోజులు పోయాయి.. చేతల్లో చూపిస్తున్న కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదు!" "యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు.. కాంగ్రెస్ ప్రజాపాలనను అడ్డుకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు!" తప్పుడు ప్రచారం ఆపండి, లేకుంటే వాస్తవాలతో ప్రజల ముందే తేల్చుకుందాం!" 'సీతక్కపై విమర్శలా? అభివృద్ధిపై సమాధానం చెప్పండి.. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ సవాల్!" "తప్పుడు ప్రచారం బీఆర్ఎస్ నైజం.. ప్రజా సంక్షేమం కాంగ్రెస్ విధానం!" "వెయ్యి రోజుల ప్రజాపాలనకు ప్రజలే సాక్ష్యం.. "యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, కార్మికులు, పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం.. రాజకీయ విషప్రచారాన్ని సహించేది లేదు. బీఆర్ఎస్ నేతల విమర్శలు వాస్తవాలకు దూరం వెయ్యి రోజుల ప్రజాపాలనపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంది కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు కర్ల అరుణ. చిక్కుల మానస. చెన్నం లాలమ్మ. వెయ్యి రోజుల ప్రజాపాలన పై బి ఆర్ ఎస్ డి విష ప్రచారం ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సీతక్క పై విమర్శల అభివృద్ధిపై సమాధానం చెప్పండి బి లఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ మహిళా నాయకులు సవాల్ విసిరారు. రాజకీయ విష ప్రచారాన్ని సహించేది లేదని. దళిత మహిళలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలని లేకపోతే మహిళలను తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శలు పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని కాంగ్రెస్ పార్టీ ఏటూర్ నాగారం మహిళ నాయకులు కర్ల అరుణ. చిక్కుల మానస. చెన్నం లాలమ్మ. పార్వతి. పూసం వరలక్ష్మి లు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో శనివారం వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ దళితవాడలో కెసిఆర్ ఇల్లు ఇచ్చినప్పటికీ అవి పూర్తి కాకుండా మధ్యలోనే నిలిచిపోయాయి అని అన్నారు. సీతక్క ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడంతో గృహప్రవేశాలు కూడా చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి కేసీఆర్ బోరు పంపులు వేయలేదన్నారు. దళితవాడలో కాంగ్రెస్ నాయకులు వేసిన బోరు పంపులే నేటికీ ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకుల ఇంటి వద్ద పనులు చేసే పని వారితో రెచ్చగొట్టే విధంగా మహిళలను తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన బీఆర్ఎస్ నేతలు గత పాలనలో తమ వైఫల్యాలను మరిచి ప్రస్తుత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనకు పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. యువత, విద్యార్థులు, మహిళలు, రైతులు, కార్మికులు, పేదలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, గిరిజనులు తదితర వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాల కోసం సంవత్సరాల



తరబడి ఎదురుచూసిన నిరుద్యోగ యువత పరిస్థితిని బీఆర్ఎస్ నేతలు గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేసి యువతకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. యువతను రాజకీయంగా రెచ్చగొట్టి లబ్ధి పొందాలని బీఆర్ఎస్ చూస్తోందని, కానీ నేటి యువత వాస్తవాలను అర్థం చేసుకునే స్థాయిలో ఉందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి విద్యార్థుల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విద్యా సంస్థల బలోపేతం వంటి అంశాలపై ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందన్నారు. విద్యార్థుల సమస్యలను రాజకీయ అస్త్రాలుగా ఉపయోగించుకోవడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించకుండా తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు వివరించారు. మహిళా సంఘాలకు ప్రోత్సాహం, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారతకు చర్యలు, మహిళలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందుతున్నాయని తెలిపారు. మహిళల సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని, గతంలో మహిళలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలుతో పాటు పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమం, గృహ నిర్మాణం, ఉచిత విద్యుత్, ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్మికులు, చిరు వ్యాపారులు, నిరుపేదలు, గిరిజనులు తదితర వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సీతక్కను విమర్శించే ముందు గతాన్ని గుర్తు చేసుకోండి ములుగు జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రి సీతక్క నిరంతరం ప్రజల్లో ఉంటూ పనిచేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వరదలు, రహదారులు, విద్య, వైద్యం, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. ప్రజల్లో ఉండి ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న నాయకురాలిపై ఆరోపణలు చేయడం ద్వాం బీఆర్ఎస్‌కు ఎలాంటి రాజకీయ ప్రయోజనం ఉండదని హెచ్చరించారు.వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి బీఆర్ఎస్ నాయకులు సభలు పెట్టి ఆరోపణలు చేయడం కాకుండా, తమ పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు లెక్క చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనను చూసిన ప్రజలు ఎవరు ఏం చేశారో, ఎవరు ఏం చేస్తున్నారో స్పష్టంగా గమనిస్తున్నారని అన్నారు. ఇక తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రతి విమర్శకు వాస్తవాలతో సమాధానం ఇస్తామని, ప్రతి తప్పుడు ప్రచారాన్ని ప్రజల ముందు బట్టబయలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ములుగు జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మంత్రి సీతక్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రాజకీయ అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. "ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు తమ గత పాలనను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మాటలతో కాదు... ప్రజలకు చేసిన పనులతోనే రాజకీయాల్లో విశ్వసనీయత వస్తుంది" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కర్ల అరుణ. మహిళా నాయకులు చిక్కుల మానస .చెన్నం లాలమ్మ. పార్వతి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిపై మాట్లాడే ముందు పదేళ్ల బీఆర్ఎస్ పాలనను గుర్తు చేసుకోవాలి

ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు మానుకోండి..
పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం
ఏటూరునాగారం ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో
వ్యక్తిగత విమర్శలు, బెదిరింపు వ్యాఖ్యలకు దిగడం
బీఆర్ఎస్ నాయకుల రాజకీయ అసహనానికి నిదర్శనశీ
కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ జిల్లా కార్యదర్శి పడిదల హనుమంత్



**ఏటూరునాగారం సెప్టెంబర్ 05 అక్షర రేఖ న్యూస్** ఏటూరునాగరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ర్యాలీపై బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కాంగ్రెస్ ఎస్ సి సెల్ జిల్లా నాయకులు పడిదల హనుమంత్ అన్నారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు, బెదిరింపు వ్యాఖ్యలకు దిగడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ అసహనానికి నిదర్శనమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎఎ సెల్ నాయకులు పడిదల హనుమంత్ మాట్లాడుతూ.. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏటూరునాగారం ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో, ఎన్ని హామీలు అమలు చేసిందో ప్రజలకు ముందుగా చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని తమ ఖాతాలో వేసుకోవాలని ప్రయత్నించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆర్డీఓ కార్యాలయం, బస్ డిపో, గోదావరి కరకట్ట వంటి అంశాలపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, ఆయా పనులకు సంబంధించి పూర్తి వివరాలు, నిధుల మంజూరు, పనుల పురోగతి, ఖర్చయిన నిధులు వంటి అంశాలను ప్రజల ముందు ఆధారాలతో వెల్లడించడానికి సిద్ధమా? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. దళితుల పేరుతో రాజకీయాలు చేయడం మానుకోవాలి అని సూచించారు. దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించకుండా, గత ప్రభుత్వ పథకాల పేర్లు చెప్పి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం సరికాదన్నారు. దళిత బంధు విషయంలో కూడా పూర్తి వాస్తవాలను ప్రజలకు చెప్పాలని, గతంలో ఎంతమందికి లబ్ధి చేకూరింది, ఎంతమంది లబ్ధిదారులకు పథకాలు పూర్తయ్యాయి అనే వివరాలను బీఆర్ఎస్ నాయకులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనకు ప్రాధాన్యత ఇస్తూ, మహిళలు, రైతులు, పేదలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, దివ్యాంగుల కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలను ఎత్తివేసిందన్న ఆరోపణలు అవాస్తవమని అన్నారు. అమలులో ఉన్న పథకాలపై వాస్తవ గణాంకాలతో ప్రజల ముందుకు రావాలని, తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు. ఏటూరునాగరం, ములుగు ప్రాంత అభివృద్ధిపై మంత్రి సీతక్క నిరంతరం ప్రభుత్వంతో చర్చిస్తూ నిధులు తీసుకువచ్చి వివిధ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని కాంగ్రెస్ ఎఎ సెల్ నాయకులు పడిదల హనుమంత్ తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పోడు భూములు, దేవాదుల నీరు, గ్రామీణ రహదారులు వంటి సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని, ఆయా సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో పరిష్కరించలేని సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ కాలంలోనే పరిష్కరించాలని ప్రయత్నిస్తోందన్నారు. కాకులమర్రి లక్ష్మణ్ బాబు వ్యక్తిగతంగా ప్రజలకు సహాయం చేశారనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడం లేదని, అయితే ఒక వ్యక్తి చేసిన సేవలను మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధికి ప్రత్యామ్నాయంగా చూపించడం సరికాదని అన్నారు. ప్రజలకు రాజకీయ నాయకుల వ్యక్తిగత సేవలతో పాటు ప్రభుత్వాల పనితీరు కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. వాట్సాప్ గ్రూపుల్లో పేరు, ఫోటో లేకుండా విమర్శలు చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎఎ సెల్ నాయకులు స్పందిస్తూ.. ఎవరి వ్యక్తిగత గుర్తింపు గురించి కాకుండా ప్రజా సమస్యలపై చర్చకు రావాలని సూచించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ప్రజల మధ్యకు వచ్చి తమ పనితీరును వివరించాలే తప్ప సోషల్ మీడియా ఆరోపణలతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ముఖ్యంగా నాలుక కోస్తాం", ఖబర్దార్ వంటి బెదిరింపు భాషను ప్రజాస్వామ్యంలో ఎవరూ సహించబోరని కాంగ్రెస్ ఎఎ సెల్ జిల్లా కార్యదర్శి పడిదల హనుమంత్ హెచ్చరించారు. రాజకీయ విమర్శలకు రాజకీయ సమాధానం ఇవ్వాలి తప్ప బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. "ఎవరు ఎంత గట్టిగా మాట్లాడారన్నది కాదు..ప్రజల కోసం ఎవరు ఎంత పనిచేశారన్నదే ముఖ్యం. అభివృద్ధిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది. బీఆర్ఎస్ నాయకులు కూడా ఆరోపణలు కాకుండా ఆధారాలతో మాట్లాడాలి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారు" అని అన్నారు.

## విద్యార్థులలో విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలి....

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 5** విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. "ఉపాధ్యాయులు పిల్లల జీవితాలను శాశ్వతంగా మార్చగలరని, మనం ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా మన గురువుల పట్ల ఉండే గౌరవం ఎప్పటికీ అలాగే ఉంటుంది" అని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ముసాయిదా ఓటరు జాబితా లోని
# ఓటర్లందరూ తుది జాబితా లో వుండే లక్ష్యంగా చర్యలు...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం**

**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్-5** ముసాయిదా ఓటర్ల జాబితా లో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కు పొందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇఆర్ఓ లతో కలిసి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ, నోటీసుల జారీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17న ఎస్ఐఆర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు, మ్యాపింగ్ లేని, అనామలీస్ ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైందని, ఇందులో 1,75,858 మంది మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీచేయనుండగా, ఇప్పటివరకు 1,75,841 నోటీసులు జనరేట్ చేసి, 1,32,817 మందికి నోటీసులు అందజేశామన్నారు. నోటీసులు అందుకున్న వారు సంబంధిత పత్రాలు సమర్పించాలి నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పుట్టిన తేదీ ఆధారంగా భారత ఎన్నికల సంఘం సూచించిన పత్రాల్లో సంబంధిత పత్రాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. లిఅర్హులైన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చులి ప్రస్తుతం కూడా అర్హులైన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలుపారు అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 19, 2026న ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా తుది జాబితాలో నమోదు అయ్యేలా సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డిసి సదానందం, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎం.రమేష్, బీజేపీ ప్రతినిధి వి.రాజేష్, సిపిఐ(ఎం) ప్రతినిధి డి.తిరుపతి రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ.గోపాల రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం



**తరిగొప్పుల(అక్షర రేఖ సెప్టెంబర్:05** తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామంలో వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ పెండ్యాల దేవేందర్, ఎస్ఐ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలు, బాల్య వివాహాలు మహిళలపై వేధింపులు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై కళారూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య ఉంటే డయల్ 112కు, సైబర్ నేరాలకు 1930కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం, కానిస్టేబుల్ కనకరాజు, సర్పంచ్ కొండ్రతార, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిఎంఈ విధానాన్ని సింగరేణి యాజమాన్యం పునః సమీక్షించాలి

**-ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్**



రెబ్బెన , (అక్షర రేఖ) : బెల్లంపల్లి ఏరియాలోని ఖైరగురా ఓసీపీ లో బెల్లంపల్లి ఐ ఎన్ టి యు సి యూనియన్ ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఖైరగురా మేనేజర్ కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులకు ప్రస్తుతం అమలులో ఉన్న ప్లేడే విధానం స్థానంలో, గతంలో మాదిరిగా 70 శాతం ప్లేడేలు కల్పించాలని కోరారు. అదేవిధంగా, ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం పి ఎం ఈ ను ప్రతి సంవత్సరం ఒకసారి నిర్వహించాలనే విధానాన్ని పునఃసమీక్షించాలని, గతంలో అమలులో ఉన్న విధంగా ఉద్యోగుల అవసరాలు, నిబంధనలకు అనుగుణంగా మూడు లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే, సీఎం పి ఎఫ్ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చిట్టీలను కార్మికులకు వెంటనే అందజేయాలని మెమోరాండంలో కోరారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ విషయంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించి, కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ శ్రీ ప్రకాష్ రావు , ఏరియా కార్యదర్శులు మాధవ్ కృష్ణ,' బూర శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి గోమాస ప్రభాకర్, వీరాస్వామి, వెంకటేష్ .పి కుమారస్వామి, శివకుమార్, తిరుపతి సర్వే, అబ్బాస్ అలీ, అంకుష్, మేకల స్వామి, బోడ తిరుపతి, దాసరి శ్రీనివాస్, సుగుణకర్, సంజీవ్, రాసాపాక రమేష్, రాజశేఖర్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 100 ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా జిల్లా కేంద్రానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు..



**రెబ్బెన , (అక్షర రేఖ):** రెబ్బెన మండల కేంద్రం నుండి శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు ప్రజాపాలన పూర్తిచేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో అసిఫాబాద్ జిల్లా కేంద్రానికి కార్యకర్తలు ప్రజలతో 100 ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లడం జరిగింది అనంతరం మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ మాట్లాడుతూ.. వెయ్యి రోజుల ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అయినటువంటి మహిళలకు ఫ్రీ బస్ పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం బీసీ మహిళలకు కుట్టు మిషన్లు, అలాగే నిరుపేదలైన కుటుంబాలకు ఉచిత డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒంటరి మహిళలకు వివిధ వ్యాధిగ్రస్తులకు ఉచిత పెన్షన్ లాంటి పథకాలు, ఎన్నో ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు అలాగే ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి రెబ్బెన మండల అధ్యక్షుడు కిషన్ గౌడ్ అధ్యక్షతన భారీ బైక్ ర్యాలీ వెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి 100 బైకులతో బైక్ ర్యాలీ నిర్వహించి ఆసిఫాబాద్ వెళ్లడం జరిగిందని మండల అధ్యక్షుడు కేసరి కేషన్ కిషన్ గౌడ్ తెలిపారు.

## వినాయక చవితి వేడుకల్లో విద్యుత్ భద్రతే అత్యంత ప్రాధాన్యత

**: ఎస్ఈ బి .బిక్షపతి స్పష్టం**




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 అక్షర రేఖ న్యూస్** గణేష్ మండపాలు, నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక తనిఖీలు, విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి స్పష్టం చేశారు. ఈ నెల 14న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, విద్యుత్ అలంకరణలు, విగ్రహాల తరలింపు, నిమజ్జనం సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రజలు, భక్తులు, మండప నిర్వాహకులు, విద్యుత్ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. “పండుగ వేడుకల్లో ఆనందం ఎంత ముఖ్యమో, ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత అంతకంటే ముఖ్యం. ఒక చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నందున విద్యుత్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి” అని ఎస్ఈ స్పష్టం చేశారు. నిమజ్జన మార్గాల్లో విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు విగ్రహాల ఎత్తు, ట్రక్కులు, క్రేన్ల ఎత్తును దృష్టిలో ఉంచుకుని నిమజ్జన మార్గాలను విద్యుత్ సిబ్బంది ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. లి మార్గంలోని విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలను తనిఖీ చేయాలి. లి ప్రమాదకరంగా లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలి. లి నిమజ్జన మార్గాల్లో మార్గాల పరిశీలన పూర్తి చేసి, సంబంధిత అధికారుల ద్వారా ముందస్తుగా ధృవీకరించాలి. లి క్రేన్లు, భారీ వాహనాలు, ఎత్తైన విగ్రహాలు విద్యుత్ లైన్లకు తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు, మండపం నిర్వహులకు పలు సూచనలు. విద్యుత్ లైన్లకు దగ్గరగా గణేష్ విగ్రహాలు, క్రేన్లు, మెటల్ ఫ్రేములు లేదా ఇతర అలంకరణ సామగ్రిని తీసుకెళ్లడం ప్రమాదకరమని, జాగ్రత్తగా, దూరంగా తీసుకువెళ్లాలని కోరుతున్నారు. విద్యుత్ తీగను నేరుగా తాకకపోయినా దగ్గరగా వెళ్లడం వల్ల విద్యుత్ ప్రసరణ/ఇండక్షన్ కారణంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. కాబట్టి విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించడం తప్పనిసరి. మండపాలు, నిమజ్జన మార్గాలు, ప్రధాన రహదారుల్లో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు , లూజ్ లైన్లు,విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే ప్రజలు వాటిని తాకకూడదు. వెంటనే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసేటప్పుడు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని చెప్పారు. లి విద్యుత్ కనెక్షన్‌ను అధికారిక విద్యుత్ సిబ్బంది ద్వారానే పొందాలి. లి నాణ్యమైన, ×ూ× మార్క్ కలిగిన వైర్లు, పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. సరైన సామర్థ్యం కలిగిన వీజదీ/రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. జాయింట్లు, దెబ్బతిన్న వైర్లు, టేప్‌తో తాత్కాలికంగా చేసిన కనెక్షన్లను ఉపయోగించరాదు. విద్యుత్ వైరింగ్‌ను నీరు, తేమకు దూరంగా ఉంచాలి. వర్షం పడినప్పుడు తడిసిన వైర్లు, స్విచ్‌లు, విద్యుత్ పరికరాలను తాకరాదు. పిల్లలను విద్యుత్ స్తంభాలు, వైర్లు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి. మండపాల వద్ద మెటల్ నిర్మాణాలు విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.కేబుల్ వైర్లపై ప్రత్యేక దృష్టి టీవీ, ఇంటర్నెట్ తదితర కేబుల్ వైర్లు విద్యుత్ స్తంభాలపై చిందరవందరగా లేదా తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండకుండా సంబంధిత కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పండుగ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇలాంటి వైర్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి ప్రమాదకర పరిస్థితులను తొలగించాలని సూచించారు. విద్యుత్ భద్రత , ప్రతి ఒక్కరి బాధ్యత విద్యుత్ భద్రతా నియమాలు పాటిస్తూ, టీజీఎన్పీడీసీఎల్ కు సహకరించి వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, ముఖ్యంగా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు లేకుండా సురక్షితంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్ఈ విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కె ప్రభాకర్ కు ఘన సన్మానం ..



**రెబ్బెన, (అక్షర రేఖ):** రెబ్బెన మండలంలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో లైన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఎస్సార్ కె ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు అనంతరం ముఖ్యఅతిథిగా వచ్చిన గ్రామ సర్పంచ్ దుర్గం భరద్వాజ్ మాట్లాడుతూ. . నిస్వార్థంతో ఉపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ పొందిన ఎస్ఆర్కె ప్రభాకర్కు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన ఆధ్వర్యంలో ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లు ,యాక్టర్లుగా ఇంజనీర్, అధికారులుగా తయారు చేసిన ఘనత ప్రభాకర్ దక్కిందని అన్నారు మన రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ప్రపంచంలో అతని విద్యార్థులు సమాజంలో సేవ సేవ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి అధ్యక్షులు దీకొండ సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మంజు, సురేష్, నీలిమ, మల్లేశ్వరి, విజయ కుమారి, అరుణ, రూప, మేఘన, మహేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

**ప్రత్యేక ప్రచార దినాల్లో ఓటరు జాబితా సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 అక్షర రేఖ న్యూస్** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి కోరారు. శనివారం ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా గోవిందరావుపేట మండలంలోని గోవిందరావుపేట, చల్వాయి, తాడ్వాయి మండలంలోని తాడ్వాయి, కాటాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో కృష్ణవేణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఓటర్ల ముసాయిదా జాబితాలు, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణలకు సంబంధించిన దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత నమూనా పత్రాల్లో స్వీకరించాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోకుండా బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సెప్టెంబర్ 6, 12, 13 తేదీల్లో కూడా ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు సహకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిర్ణీత గడువులో దరఖాస్తులు, అభ్యంతరాలను సమర్పించాలని కోరారు. నూతన ఓటరు నమోదుకు నమూనా--6, ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించేందుకు నమూనా--7, వివరాల సవరణకు నమూనా--8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2026 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులు నిర్ణీత ప్రకటన పత్రంతోపాటు నమూనా--6ను సమీపంలోని బూత్ స్థాయి అధికారికి సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో తప్పులులేని సమగ్ర ఓటర్ల జాబితా రూపుదిద్దుకుంటుందని, తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని ఆర్డీవో కృష్ణవేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట తహసీల్దార్ సృజన్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నితీష్, తాడ్వాయి సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 5** సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో రిటైర్డ్ ఉద్యోగస్తులను మెలిక రాజు ,కనకయ్య , శివ సర్వయ్య ఘనంగా సన్మానించిన లిఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ . ఈ కార్యక్రమంలో =× నెంబర్ గజ్జల వెంకన్న , నేలకొండపల్లి మండల అధ్యక్షుడు కొడాలి గోవింద రావు ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బందయ్య ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొట్టే రాజశేఖర్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకటరమణ , వేల్పుల మురళి , మురళి కృష్ణ, పంది రాజు గౌడ్ , దుర్గ , భరత్ తివారీ పాల్గొన్నారు.

## పెండింగ్ టీచర్ల పదోన్నతులు పూర్తి చేశామన్న రేవంత్

**పాలిటెక్నిక్ విధానంలో మార్పులు లేవని స్పష్టీకరణ**

**మహబూబ్ నగర్ :** విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులను పూర్తి చేశామని చెప్పారు. టీచర్ల బదిలీల విషయంలోనూ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తోందన్నారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.తల్లిదండ్రులతో సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్ల సమయం ఇస్తే సమస్యలను పరిష్కరించి చూపిస్తానన్నారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని సీఎం చెప్పారు. సాంకేతిక విద్యకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యావిధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని స్పష్టం చేశారు.విద్యాశాఖ కమిషన్ ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పీఆర్సీ సమస్యను పరిష్కరించామని చెప్పారు. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేయడం తనకు చాలా బాధ కలిగించిందన్నారు.కార్యక్రమానికి ముందు కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా..

**వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను: అయ్యన్నపాత్రుడు**

**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ‘బీసీ ఐక్య వేదిక సదస్సు’ నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్

**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భద్రతను పూర్తిగా ఉపసంహరించుకుంది. మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించిన మరుసటి రోజే ఈ చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి హోదాలో ఆమెకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ పరిధిలోని ప్రత్యేక గన్‌మన్లను ప్రభుత్వం తక్షణమే వెనక్కి పిలిపించింది.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే ఆమె భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను రద్దు చేస్తూ అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఆమె అధికారిక కాన్వాయ్, ఎస్కార్ట్ భద్రత పూర్తిగా నిలిచిపోయాయి.ప్రోటోకాల్ నిబంధనల ప్రకారమే ఈ

# ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు

సంస్థాగతంగా మరింత బలోపేతం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కీలక మార్పులు చేసింది. దేశంలోని పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ (ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ) ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌గా పీవీ మోహన్‌ను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. మాణికం ఠాకూర్ తమిళనాడుకు వెళ్లడంతో ఆంధ్రప్రదేశ్ ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ పదవి ఖాళీ అయింది. దీంతో ఆ స్థానంలో మోహన్‌ను ఎంపిక చేసింది. మరోవైపు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పంజాబ్ రాష్ట్రానికి కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీగా రాజస్థాన్ కాంగ్రెస్ నాయకుడు సచిన్ పైలట్‌ను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త నియామకాలు తక్షణమే అమల్లోకి వచ్చేలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియమించారని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా సుఖ్‌దేవ్ భగత్‌ను ఎంపిక చేశారు. మరికొందరిని ఇటీవల కాలంలో పార్టీ బాధ్యులుగా నియమించినట్లు కాంగ్రెస్ ప్రకటనలో పేర్కొంది. పంజాబ్ రాష్ట్రంలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా ఇక్కడ కాంగ్రెస్ ఎక్కువ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. పంజాబ్ శాసనసభ గడువు 2027 మార్చి 16తో ముగియనుండగా, ఆలోపే అంటే వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. దీంతో ముందుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పుంజుకునేలా చేసేందుకు, వ్యూహాలు రచించడానికి సీనియర్ నేత సచిన్ పైలట్‌ను ఏఐసీసీ వ్యవహారాల బాధ్యులుగా నియమించింది. ప్రస్తుతం పంజాబ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌కు ఉద్వాసన ఎదురైంది. ఇప్పుడు సచిన్ పైలట్ పంజాబ్ కాంగ్రెస్ బాధ్యతలు చూసుకోనుండగా, బఘేల్‌ను అసోం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమించింది. సచిన్ పైలట్ విషయానికి వస్తే ఈయన పార్టీలో కీలక నాయకుల్లో ఒకరు. గతంలో రాజస్థాన్‌కు ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఇంకా రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కూడా ఉన్నారు. వివిధ మంత్రిత్వ శాఖల్లో పనిచేశారు. ప్రస్తుతం పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉంది.



మరోవైపు గుజరాత్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీగా సీనియర్ నాయకుడు రణదీప్ సింగ్ సుర్జేవాలాను పార్టీ నియమించింది. గుజరాత్‌లో వచ్చే ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడ దాదాపు 30 ఏళ్లుగా కాంగ్రెస్ అధికారానికి దూరంగా ఉంది. ఇక్కడ తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఆయన కృషి చేయాల్సి ఉంటుంది. ఇటీవలే అధికార మార్పిడి జరిగిన కర్ణాటకలోనూ ఏఐసీసీ వ్యవహారాల బాధ్యతలను రణదీప్ సుర్జేవాలా చూసుకోనున్నారు. సిరివెల్ల ప్రసాద్‌ను మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఇక ఇప్పటివరకు పార్టీ జనరల్ సెక్రటరీ/ఇన్‌ఛార్జ్‌లుగా పనిచేసి, బాధ్యతల నుంచి తప్పుకుంటున్న జితేంద్ర సింగ్, రమేశ్ చెన్నితాల, మాణికం ఠాకూర్‌ల సేవలను పార్టీ అభినందిస్తోందని వేణుగోపాల్ అన్నారు. మరోవైపు ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ముకుల్ వాస్నిక్ కొనసాగుతారని ప్రకటనలో కాంగ్రెస్ పేర్కొంది.

**కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లు వీరే**

ఆంధ్రప్రదేశ్– పీవీ మోహన్
పంజాబ్– సచిన్ పైలట్
అసోం– భూపేశ్ బఘేల్ (ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి)
మహారాష్ట్ర– సిరివెల్ల ప్రసాద్
గుజరాత్– రణ్‌దీప్ సుర్జేవాలా
ఉత్తర్‌ప్రదేశ్– రాజేంద్ర పాల్ గౌతమ్
హరియాణా– సంజయ్ దత్ (2026 జూన్‌లో నియామకం)
ఒడిశా– లాల్జీ దేశాయ్ (2026 జూన్‌లోనే నియామకం)
తమిళనాడు– గులామ్ అహ్మద్ మీర్ (2026 జులైలో నియామకం)
బంగాల్– ప్రకాశ్ జోషి (2026 జులైలో నియామకం)

రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సహా అదే విధంగా ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం సంస్థాగతంగా మార్పులు చేస్తున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడం సహా పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడం, ఆయా రాష్ట్రాల నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను దూకుడుగా ముందుకు తీసుకెళ్లడం, ఎన్నికల వేళ వ్యూహాల్ని అమలు చేయడం వంటి పలు అంశాలపై పార్టీ ఇన్‌ఛార్జ్‌లు దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× – రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ స్వీయ గణన ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని నారాయణ్ తెలిపారు. 2027 జనవరి 5 నుంచి 9 వరకు దీనికి సంబంధించి రివిజనల్ రౌండ్ నిర్వహిస్తామన్నారు. ఈ రివిజనల్ రౌండ్‌లో సవరణలకు అవకాశం ఉంటుందన్నమాట. ఇక్కడ అవసరమైన మార్పులు లేదా ధ్రువీకరణ ప్రక్రియలు వంటివి నిర్వహించే అవకాశం ఉంటుంది. ఉత్తరాఖండ్‌లో మంచుతో కప్పి ఉండే ప్రాంతాల్లో మాత్రం పైన షెడ్యూల్ ప్రకారం జన గణన ప్రక్రియ ఉండదని నారాయణ్ స్పష్టం చేశారు.

ఈ నోటిఫికేషన్ ప్రకారం ఉత్తరాఖండ్ మంచు ప్రాంతాలు మినహా ఈ నాలుగు రాష్ట్రాల్లో 2027 జనగణనకు (సెన్సస్ 2027) రిఫరెన్స్ డేట్‌గా 2027, జనవరి 5 అర్ధరాత్రి 12



గంటలుగా (00:00 ఎతీం) నిర్ణయించారు. అంటే ఈ తేదీ, సమయాలను ప్రామాణికంగా తీసుకొని ఆ లోపే జనగణన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. మరోవైపు లద్దాఖ్ సహా మంచుతో కప్పి ఉండి రవాణాకు అనుకూలించని జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం, అలాగే మంచుతో కప్పబడి ఉండే హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలకు జనగణనకు రిఫరెన్స్ డేట్‌ను 2026, అక్టోబర్ 1గా నిర్ణయించారు. అంటే ఈ ప్రాంతాల్లో ముందుగానే సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జనగణన నిర్వహించనున్నట్లు గత నెలలో =+× గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్ట్ 17– 31 మధ్యే ఇక్కడ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ జరిగింది. ఈ ప్రాంతాల్లో శీతాకాలంలో పరిస్థితులు అనుకూలించని కారణంగా ముందుకు జరిపారు. ఈ ప్రాంతాల్లోని ప్రత్యేక భౌగోళిక వాతావరణ పరిస్థితుల నేపథ్యంలోనే ఇతర సాధారణ ప్రాంతాలతో కలిపి ఒకేసారి జనాభా లెక్కలు నిర్వహించడం కష్టం కావడంతో ప్రత్యేక షెడ్యూల్ రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వం గతంలో 2025 జూన్ నెలలో విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం– పైన చెప్పిన మంచుతో కప్పబడి ఉండే ప్రాంతాలకు మినహాయించి దేశంలోని మిగతా అన్ని ప్రాంతాలకు 2027 మార్చి 1 ని రిఫరెన్స్ డేట్‌గా నిర్ణయించింది. ఇక గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల శాసనసభల గడువు 2027 మే నాటికి ముగుస్తుంది. అంటే ఆలోపే ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుంది. తీరా ఎన్నికల వేళ జనగణన నిర్వహిస్తే పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల్ని మోహరించడం కష్టమని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఈ రాష్ట్రాల్లో సెన్సస్ ప్రక్రియను ముందుకు జరిపారు. ఇవి కాకుండా దేశంలోని మిగతా రాష్ట్రాల్లో జనాభా గణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జనగణన ప్రక్రియలో కుటుంబంలోని వ్యక్తులకు సంబంధించిన వివరాలు సహా పలు సామాజిక, ఆర్థిక వివరాల్ని అధికారులు సేకరిస్తారు.

**కొవిడ్ వ్యాప్తి కారణంగా వాయిదా**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎనిమిదో సారి జనగణన నిర్వహిస్తుండగా, ఈ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుంది. ఫస్ట్ ఫేజ్‌లో ఇళ్ల జాబితా, గణన ఉంటుంది. రెండో దశలో జనాభా లెక్కల్ని సేకరిస్తారు. ప్రస్తుత 2027 జనగణన ప్రక్రియ 2021లోనే జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్–19 వ్యాప్తి కారణంగా ఇది వాయిదాపడింది. ఈ సెన్సస్ ప్రక్రియ నిర్వహణ కోసం కేంద్రం భారీగా ఖర్చు చేస్తోంది. ఏకంగా రూ. 11,718 కోట్ల విడుదలకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

# మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అయితే ప్రస్తుతం విశ్వసనీయత సంక్షోభం మీడియా రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా మారిందని వ్యాఖ్యానించారు. అన్ని రంగాల్లోనూ క్రెడిబిలిటీ తగ్గుతున్నప్పటికీ, మీడియా రంగంలోనే ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని స్పష్టం చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఐఐఎం నాగ్‌పూర్ మీడియా కాన్‌క్లేవ్ 2026లో 'మీడియా, లీడర్‌షిప్ అండ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్' అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్ ఇన్ చీఫ్ విజయ్ జోషి, బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ ఏకే భట్టాచార్య, బ్లిట్జ్ ఇండియా మీడియా గ్రూప్ ఛైర్మన్, ఎడిటర్ ఇన్ చీఫ్ దీపక్ ద్వివేది తదితరులు హాజరయ్యారు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిదని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని గడ్కరీ అన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి మార్పు రావాలంటే దాని కీలక వ్యవస్థలు సమర్థంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలోని నాలుగు స్తంభాలైన శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా తమ బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించాలి. ప్రజాస్వామ్యం పురోగతికి, అభివృద్ధికి స్వతంత్ర, నిష్పక్షపాత న్యాయవ్యవస్థతో పాటు స్వతంత్ర మీడియా కూడా అవసరమని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

**రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే**

ప్రజాస్వామ్యానికి రాజకీయాలు, రాజకీయ పార్టీలు అతిపెద్ద బలమని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండటం సహజమేనని గడ్కరీ చెప్పారు. 'ఒక వ్యక్తి లేదా పార్టీ



తాను నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి సామాజిక, ఆర్థిక, విద్య సహా పలు అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అవసరమే. ప్రజలకు ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన ఉండటంతో పాటు వాటి పట్ల నిబద్ధత కలిగి ఉండటం కూడా చాలా ముఖ్యం' అని గడ్కరీ స్పష్టం చేశారు.

**మీడియా క్రెడిబిలిటీనే బాగా పడిపోయింది**

21వ శతాబ్దంలో ఏ రంగానికైనా విశ్వసనీయత, మంచి పేరు (గుడ్‌విల్), నిజాయతీనే అతిపెద్ద పెట్టుబడులు అని గడ్కరీ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో క్రెడిబిలిటీ కొంత తగ్గిందని, కానీ మీడియాలో మాత్రం విశ్వసనీయత చాలా ఎక్కువగా పడిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇక్కడ అన్ని మీడియా సంస్థలు తమ విశ్వసనీయత కోల్పోయాయని తాను చెప్పట్లేదని స్పష్టం చేశారు. మీడియా తన విశ్వసనీయతను తిరిగి ఎలా సాధించాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉందని గడ్కరీ సూచించారు. గతంలో కొన్ని పత్రికలు సహా మీడియా సంస్థలు ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తామే నిర్ణయించగలమన్న స్థాయిలో మాట్లాడేవని గడ్కరీ తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అయితే సోషల్ మీడియా రాకతో పరిస్థితి పూర్తిగా మారి పోయిందని అన్నారు. మీడియాతో పాటు రాజకీయాల్లో కూడా విశ్వసనీయత సంక్షోభం ఉందని పేర్కొన్న గడ్కరీ, అన్ని రంగా ల్లోనూ సమస్య ఉన్నప్పటికీ మీడియా రంగంలో క్రెడిబిలిటీ సంక్షోభమే అతిపెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. అందుకే దీనిని తిరిగి తెచ్చుకునేందుకు జర్నలిస్టులు ప్రజలు, సమాజం, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయాలని గడ్కరీ సూచించారు. జర్నలిజంలో నాణ్యతతో పాటు వృత్తి విలువలను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తమ విశ్వసనీయతను కాపాడుకుంటూ, వృత్తి ప్రాథమిక విలువలను గౌరవించే మీడియా సంస్థలు, జర్నలిస్టులే నిలదొక్కుకుంటారని గడ్కరీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సామాజిక న్యాయం, జాతీయ ప్రయోజనాలను కాపాడటం, ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయడం వంటి అంశాలపై మీడియా దృష్టి పెట్టాలని సూచించారు. ఇవన్నీ భారత్‌ను విశ్వగురుగా ఎదిగేందుకు దోహదపడతాయని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ఐఐఎం నాగ్‌పూర్ డైరెక్టర్ డాక్టర్ భీమరాయ మెట్రి– దేశ అభివృద్ధిలో నేటి యువత కీలక పాత్ర పోషించనుందని అన్నారు.

## డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థుల్లో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం, అధిక స్క్రీన్ టైమ్‌పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పిల్లలను కేవలం చదువులోనే కాకుండా వారి ప్రవర్తన, రోజువారీ జీవితం, ఆసక్తులు, అలవాట్ల పరంగా కూడా గమనించాలని చెప్పారు. క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిల్లల భవిష్యత్తు, విద్యా విధానం, డ్రగ్స్, స్క్రీన్ టైమ్ వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను శనివారం విడుదల చేశారు. "ఉపాధ్యాయులు పుస్తకాలు, సిలబస్‌కే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లో భాగం కావాలి. పిల్లల్లో సహజంగా ఉండే ఆసక్తి, తెలుసుకోవాలనే కుతూహలాన్ని గుర్తించి దాన్ని సరైన దిశలో మళ్లించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. పిల్లల బాల్యాన్ని కోల్పోకుండా చూడటం ఉపాధ్యాయులు చేయగలిగే అతిపెద్ద సేవ. తరగతి గదిలో పాఠాలను మరింత ఆసక్తికరంగా మార్చేందుకు సృజనాత్మక పద్ధతులను అనుసరించాలి. విద్యార్థుల అకడమిక్ పనితీరును మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా అసాధారణ మార్పులు కనిపిస్తున్నాయా? వారి రోజువారీ జీవితం ఎలా ఉంది? అనే విషయాలను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలి. గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో పిల్లలపై తల్లిదండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యుల పర్యవేక్షణ కూడా ఉండేది. ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్న నేపథ్యంలో విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర మరింత పెరిగింది."

**డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి**

కొన్ని పెద్ద నగరాలు, విశ్వవిద్యాలయాల్లో మాదకద్రవ్యాల సమస్యను గుర్తించడం కష్టంగా మారుతోందని మోదీ అన్నారు. ఎవరు ఎవరికి ఏం ఇస్తున్నారో తెలుసుకోవడం కూడా కష్టమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులే డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. అదే సమయంలో ఏ విద్యార్థి ప్రవర్తనలోనైనా ఆకస్మిక మార్పులు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిశితంగా పరిశీలించాలని చెప్పారు.

**'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'**

విద్యార్థుల్లో అధిక స్క్రీన్ టైమ్ మరో ప్రధాన సమస్యగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. పిల్లలు రోజులో ఎంతసేపు మొబైల్, ఇతర స్క్రీన్లను చూస్తున్నారు? రాత్రివేళల్లోనూ ఫోన్లు ఉపయోగిస్తున్నారా? అనే విషయాలను తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించాలని సూచించారు. స్క్రీన్ టైమ్‌ను తగ్గించేందుకు కేవలం ఆంక్షలు విధించడం కంటే పిల్లల్లో క్రీడలు, శారీరక ఆటలు, సృజనాత్మక కార్యకలాపాలపై ఆసక్తి పెంచడం ద్వారా సహజంగానే మొబైల్ వినియోగాన్ని తగ్గించవచ్చని మోదీ అన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్?ఈపీ)ను ప్రస్తావించిన ప్రధాని పిల్లలను తరగతి గదికే పరిమితం చేయకూడదని అన్నారు. నిజ జీవిత నైపుణ్యాలు, వివిధ రకాల పనులు, సమాజంతో వారికి పరిచయం కల్పించాలని సూచించారు. విద్య కేవలం పుస్తకాల్లోని విషయాలకు పరిమితం కాకుండా జీవితాన్ని అర్థం చేసుకునేలా ఉండాలని పేర్కొన్నారు.

**మహిళల్లో క్యాన్సర్ అవగాహనపై ప్రశంస**

తన పరిసర ప్రాంతాల్లో మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న ఓ ఉపాధ్యాయురాలి ప్రయత్నాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. తన లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసిలో తాను రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎక్కువ మంది మహిళలు స్క్రీనింగ్ కోసం ముందుకు వస్తున్నారని, ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు కూడా నమోదైనట్లు మోదీ తెలిపారు.

**82 మంది ఉపాధ్యాయులకు జాతీయ పురస్కారాలు**

ఈ ఏడాది జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలకు మొత్తం 82 మంది ఉపాధ్యాయులు, విద్యావేత్తలు ఎంపికయ్యారు. ఇందులో పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం నుంచి 48 మంది, ఉన్నత విద్యా సంస్థలు, పాలిటెక్నిక్?ల నుంచి 21 మంది, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖకు చెందిన 13 మంది స్కిల్ ట్రైనర్లు ఉన్నారు.

## సెప్టెంబర్ 9వ తేదీ లోపు ఇరాన్‌పై దాడి

**న్యూఢిల్లీ :** ఇరాన్‌పై పునఃప్రారంభించిన సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. అయితే, అవసరమైతే అమెరికా మళ్లీ దాడి చేయవచ్చని ఆయన హెచ్చరిక కూడా జారీ చేశారు. ఈ రెండు అంశాలు ఒక అతిపెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నాయి:ఇరాన్ జాతకం, వార్షిక అంచనాలు, రాబోయే ఆరు రోజుల పంచాంగాన్ని పరిశీలిస్తే, ప్రమాదం ఇంకా తొలగిపోలేదు. సెప్టెంబర్ 6, 8 తేదీలు ముఖ్యంగా ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అయితే, దీనిని దాడి కచ్చితంగా జరుగుతుందని చెప్పే అంచనాగా పరిగణించలేము. ఈ తేదీలలో జరిగే ఏ సైనిక చర్య అయినా, ప్రతీకార దాడి అయినా, నౌకకు సంబంధించిన సంఘటన అయినా, లేదా సాంకేతిక వైఫల్యం అయినా ఉద్రిక్తతలను పెంచవచ్చు.ఇరాన్‌పై అమెరికా చేపట్టిన కొత్త సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని సెప్టెంబర్ 2న ట్రంప్ అన్నారు. హోర్ముజ్ సమీపంలో అమెరికా సైన్యం ఇరాన్ రాడార్, క్షిపణి వ్యవస్థలు, సముద్ర మైన్లు అమర్చే పరికరాలను ధ్వంసం చేసిందని ఆయన పేర్కొన్నారు.అమెరికా ఎప్పుడైనా మరో దాడిని ప్రారంభించవచ్చని ట్రంప్ కూడా పేర్కొన్నారు. దీని అర్థం, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. మరో దాడి జరుగుతుందా లేదా అనేది ఇరాన్ ప్రతిస్పందన ,హోర్ముజ్‌లోని పరిస్థితిపై ఆధారపడి ఉంటుందిఅమెరికా జరిపిన తాజా దాడులతో ఇరాన్ జోర్డాన్, బహ్రెయిన్, కువైట్, ఇరాక్‌లలోని అమెరికా స్థావరాలు, ప్రయోజనాల వైపు క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. ఈ దాడులలో పలువురిని గగనతలంలోనే అడ్డుకున్నట్లు ఆ దేశం ప్రకటించింది. అమెరికా దాడుల్లో 18 మంది మరణించారని, 108 మంది గాయపడ్డారని ఇరాన్ పేర్కొంది. హోర్ముజ్ సమీపంలో జరిగిన వివాహ వేడుకపై కూడా దాడి జరిగిందని ఇరాన్ మీడియా నివేదించింది. పౌర మృతిపై వచ్చిన నివేదికలపై దర్యాప్తు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఈ సంఘటన పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఇరాన్ తన ప్రతీకార చర్యలను తీవ్రతరం చేస్తే, అమెరికా దీనిని ఒక కొత్త దాడికి ఆధారంగా ఉపయోగించుకోవచ్చు. మరోవైపు, ఇరాన్ మౌనం దాని సొంత దేశంలోనే బలహీనతగా భావించబడవచ్చు.సెప్టెంబర్ 6వ తేదీ ఆకస్మిక సైనిక లేదా సాంకేతిక సంఘటనకు అత్యంత అవకాశం ఉన్న రోజు. సెప్టెంబర్ 8వ తేదీ ప్రత్యర్థి పక్షం ద్వారా మరో ప్రధాన చర్య లేదా ఎదురుదాడికి వేదిక కావచ్చు.సైనిక చర్య ఎక్కువ కాలం కొనసాగదని ట్రంప్ చెబుతున్నప్పటికీ, సెప్టెంబర్ 9వ తేదీకి ముందే యుద్ధం మరో మలుపు తిరగవచ్చు. ఆ తర్వాత కాల్పులు పూర్తిగా ఆగిపోయే అవకాశం లేదు. కానీ, చర్చల కోసం యుద్ధం తిరిగి ప్రారంభమయ్యే అవకాశం మాత్రం ఖచ్చితంగా పెరుగుతుంది

## ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై జేపీసీ.

**న్యూఢిల్లీ :** విదేశీ విరాళాల (నియంత్రణ) సవరణ బిల్లు, 2026 పై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేశారు. బిహార్ బీజేపీ ఎంపీ, లోక్‌సభలో బీజేపీ చీఫ్ విప్ డాక్టర్ సంజయ్ జైస్వాల్ ఈ కమిటీకి చైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో కూడిన జాయింట్ కమిటీ, ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు, పలు అంశాలను పరిశీలించనుంది. ఈఅఖీం జాయింట్ పార్లమెంటరీ కమిటీలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు ఉన్నారు. బీజేపీ నుంచి డాక్టర్ సంజయ్ జైస్వాల్, భర్తృహరి మహతాబ్, తేజస్వి సూర్య, కమలేష్ జంగ్డే, ముఖేష్ కుమార్ చంద్రకాంత్ దలాల్, డాక్టర్ నిషికాంత్ దూబే, విష్ణు దయాళ్ రామ్, అనంత్ నాయక్, అరవింద్ ధర్మపురి సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ తరపున ఆంటో ఆంటోనీ, కెప్టెన్ విరియాటో ఫెర్నాండెజ్, మహ్మద్ హమ్దుల్లా సయీద్, కాళీ చరణ్ ముండా ఉన్నారు.ఈ ప్యానెల్‌లోని ఇతర లోక్‌సభ ఎంపీలలో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన జియా–ఉర్–రెహమాన్, టీఎంసీకి చెందిన కళ్యాణ్ బెనర్జీ, డీఎంకేకు చెందిన ఎ. రాజా, టీడీపీకి చెందిన లావు శ్రీ కృష్ణ దేవరాయలు, శివసేనకు చెందిన నరేష్ గణపత్ మస్కే, జేడీ(యూ)కి చెందిన కౌశలేంద్ర కుమార్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ–శరద్చంద్ర పవార్, ఎన్‌సీపీ–ఎస్పీకి చెందిన సుప్రియా సూలే, ఐయూఎంఎల్‌కు చెందిన ఈటీ మహమ్మద్ బషీర్ ఉన్నారు.జాయింట్ కమిటీలో రాజ్యసభ ఎంపీలు సి.సదానందన్ మాస్టర్, హర్షవర్ధన్ ష్రింగ్లా, ఉజ్వల్ దేవ్‌రావ్ నికమ్, డాక్టర్ అల్కా గుర్జార్, సత్ పాల్ శర్మ, ప్రఫుల్ పటేల్, సంజయ్ కుమార్ ఝా, క్రిస్టోఫర్ మాణికం, డాక్టర్ మేనకా గురుస్వామి, పి.విల్సన్ ఉన్నారు.

# ఫ్యూచర్ సిటీలో మెగా ప్రాజెక్ట్

-మొదటిపేజీ తరువాయి

కుదిరింది. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణను దేశంలోని ప్రముఖ డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణలో ఓపెన్ ఏఐకు అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకంగా ఉండనుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. వన్ గిగావాట్ సామర్థ్యం కలిగిన ఈ డేటా సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నట్లు తెలిపారు. డేటా సెంటర్లకు.. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలు వంటి రంగాల నుంచి భారీగా డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇంత పెద్ద డేటా సెంటర్ తెలంగాణలో ఏర్పాటు కావడం రాష్ట్ర డిజిటల్ ఎకానమీకి మరింత బలం చేకూరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.




**దావోస్ భేటీతో మొదలై..**

ఈ ప్రాజెక్టు వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నాలు కీలకమని ప్రభుత్వం చెబుతోంది. ఎందుకంటే.. జనవరిలో దావోస్‌లో టీసీఎస్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఆ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొస్తున్న 'తెలంగాణ రైజింగ్' పాలసీ, అలాగే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై టాటా సన్స్ చైర్మన్ ఆసక్తి చూపారని ప్రభుత్వం తెలిపింది. ముఖ్యమంత్రి చేసిన చర్చల అనంతరం టాటా గ్రూప్ ఈ భారీ ప్రాజెక్టుకు సిద్ధమైనట్లు వెల్లడించింది. ప్రస్తుతం టాటా గ్రూప్‌కు చెందిన సంస్థల్లో.. తెలంగాణలోనే సుమారు 83 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త ప్రాజెక్టుతో రాష్ట్రంలో టాటా గ్రూప్ కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

**ఏడువేల ఉద్యోగాలు**

తెలంగాణలో ప్రారంభం కానున్న..ఈ భారీ డేటా సెంటర్ నిర్మాణాన్ని 18 నుంచి 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 7 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని ప్రభుత్వం తెలిపింది. ముఖ్యంగా డేటా సెంటర్ నిర్మాణం, నిర్వహణ, సాంకేతిక సేవలు, విద్యుత్, భద్రత, మౌలిక వసతులు వంటి అనేక రంగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

**ఫ్యూచర్ సిటీకి ప్రాధాన్యం**

రూ.70 వేల కోట్ల పెట్టుబడి.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయి అని ప్రభుత్వం చెబుతోంది. ప్రపంచ స్థాయి డేటా సెంటర్ ఏర్పాటు కావడం ద్వారా.. ఫ్యూచర్ సిటీ బ్రాండ్ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ఆశిస్తోంది. కాగా.. ఇప్పటికే ఫ్యూచర్ సిటీని భవిష్యత్ టెక్నాలజీ, పరిశ్రమలు, ఆధునిక మౌలిక వసతులకు కేంద్రంగా అభివృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈ భారీ పెట్టుబడి మరిన్ని అంతర్జాతీయ, జాతీయ సంస్థలను తెలంగాణ వైపు ఆకర్షించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**మెండుగా బ్లూ కాలర్ ఉద్యోగాలు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేక ఉద్యోగాలను భర్తీ చేసే అవకాశం ఉన్నప్పటికీ, బ్లూ కాలర్ ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. కానీ, టాటా గ్రూప్ చేపడుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా బ్లూ కాలర్ ఉద్యోగాలు పెరుగుతాయని అన్నారు. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు యువతలో పెంచడం ద్వారా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని చెప్పారు.

**రేడియల్ రోడ్డు.. రతన్ టాటాకు అంకితం**

ఫ్యూచర్ సిటీకి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడానికి.. త్వరలోనే కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్డును నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఈ రహదారిని భారతరత్న రతన్ టాటాకు అంకితం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతే కాకుండా.. తెలంగాణను పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా మార్చి, భారీ పరిశ్రమలు, టెక్నాలజీ సంస్థలను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లు**

తెలంగాణను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంలో.. భారీ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. 2037 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం కష్టపడి పనిచేస్తోందని సీఎం తెలిపారు. టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ వంటి సంస్థల భారీ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ఇక సిరిసిల్ల, సిద్ధిపేటలపై దండయాత్రే

-మొదటిపేజీ తరువాయి

పాపాల భైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మీ జిల్లాకు ఒకేసారి మూడు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చామని, కేసీఆర్ సీఎం అయితే వాళ్ల కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చారని, తమ ప్రభుత్వంలో ఉద్యమకారుల పిల్లలకు పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అందరిలాగానే బీఆర్ఎస్ కార్యకర్తలకూ రేషన్‌కార్డులు, సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల ఇళ్లలో ఉచిత కరెంట్ వస్తోందంటే మా ప్రభుత్వం కృషి కాదా అని సీఎం ప్రశ్నించారు. మేం ఇచ్చిన రైతుభరోసా నిధులను ఎవరైనా బీఆర్ఎస్ కార్యకర్తలు వద్దన్నారా అని అడిగారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

"నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. చదువు లేకపోయినా నాకు సంస్కారం ఉంది. నాకు సంస్కారం ఉంది కాబట్టే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నా. ఎక్కడ ఆస్తి ఇవ్వాల్సి వస్తుందోనని మీరు చెల్లిని బయటకు గెంటేశారు. చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి ఆడబిడ్డల గురించి ఆలోచిస్తారా?. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వస్తే సరిపోదు. ఆడబిడ్డను చూసుకోవాలి. నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో అసెంబ్లీకి రా చూసుకుందాం. నేను మంచిగా ఉంటే మీరు ఏదో అనుకుంటున్నారు. బందిపోట్లలా తెలంగాణను దోచుకున్నారు"



**రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం**

వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్న రేవంత్ రెడ్డి నకిరేకల్ గడ్డా కాంగ్రెస్ అడ్డా అని వేముల వీరేశం నిరూపించారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉండాలని వీరేశం కోరారని అన్నారు. గత ప్రభుత్వం అమలుచేసిన ఏ పథకాన్ని అయినా రద్దు చేశామా అని అడిగారు. మీరు ఇచ్చిన పథకాలను మరింత మెరుగ్గా ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులు అనేక రకాలుగా మోసపోయారని, చివరి విడత రైతుభరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని పేర్కొన్నారు. మీరు ఎగవేసిన రైతుభరోసా రూ.36 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముంచి గద్దె దిగిపోయారని, వడ్ల కొనుగోలు, రైతుభరోసా, వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ ఇస్తున్నామని వెల్లడించారు.

"మీకు ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి. అన్నీ చర్చిద్దాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. ఇవాళ కోటి మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ఇవ్వడం చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు రద్దు చేయాలంటూ ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. సమస్యలు ఏంటో చెప్పాలని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్నారు. వీలైన ప్రతిచోటా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. కేసీఆర్ ఎప్పుడైనా మహిళల బాగు గురించి ఆలోచించారా?. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ నిర్వహణ అప్పగించాం. నిరుద్యోగ యువత ఉసురు పోసుకుని ఇవాళ ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగవని కేసీఆర్ గుర్తుపెట్టుకోవాలి" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

**అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం**

నల్గొండ జిల్లా నకిరేకల్‌లో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి మొత్తం తిరిగి పరిశీలించారు. ఆస్పత్రిలో అందించబోయే సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. రూ.345 కోట్లతో 12 రకాల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం చుట్టారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సమీకృత మండల కార్యాలయాల సముదాయ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

# అవకాశం ఉన్నా అందుకోలేకపోతున్న తెలంగాణ బీజేపీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ రంగంలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సవాలును, అదే సమయంలో అపారమైన అవకాశాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు కావాల్సిన సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ అవకాశాలను ప్రత్యక్ష రాజకీయ ప్రయోజనాలుగా మలచుకోవడంలో బీజేపీ పూర్తి స్థాయిలో సఫలీకృతం కాలేకపోతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ స్థానాలను గెలుచుకుని, 35 శాతం మేర ఓటు షేర్‌ను సాధించి తన ప్రాభవాన్ని చాటుకున్నప్పటికీ, ఆ ఊపును క్షేత్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికలు మరియు నియోజకవర్గ స్థాయిలో నిలబెట్టుకోవడంలో పార్టీ కొంత తడబడుతోంది.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో వ్యక్తమవుతున్న అతిపెద్ద లోపం బలమైన నిలకడైన నాయకత్వం . ఉత్తర తెలంగాణలో పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా ఓటర్లను ఆకర్షించగల, సర్వామోదయోగ్యమైన అగ్రనేత కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తరచూ మారుతున్న వ్యూహాలు, నాయకత్వ మార్పులు, అంతర్గత విభేధాలు క్యాడర్‌లో గందరగోళాన్ని నింపుతున్నాయి. ప్రజల సమస్యలపై నిలకడగా పోరాటం చేస్తూ, ప్రతీ నియోజకవర్గంలో పార్టీని నడిపించే ఒక పవర్‌ఫుల్ ఫేస్ లేకపోవడం పార్టీ విస్తరణకు ప్రధాన ప్రతిబంధకంగా మారింది.పాక్షికంగా బిఆర్ఎస్ వైఖరి పట్ల సానుభూతి, మెత్తటి వైఖరి అవలంబిస్తుందనే ప్రచారం కూడా బీజేపీకి రాజకీయంగా నష్టం చేకూరుస్తోంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై కోపంతో ఉన్న ఓటర్లు లేదా కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి చెందుతున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూడాలంటే.. బీజేపీ స్పష్టమైన ప్రతిపక్ష పాత్రను పోషించాల్సి ఉంటుంది. బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతున్న ప్రతిసారీ ఆ పార్టీ స్థానాన్ని ఆక్రమించడంలో వెనకబడితే, ఆ ఓటు బ్యాంక్ మొత్తం తిరిగి కాంగ్రెస్ వైపునకో లేదా స్వతంత్రుల వైపునకో మరలే ప్రమాదం ఉంది.భవిష్యత్తులో బీజేపీ అధికార పీఠానికి చేరువ కావాలంటే, బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కైవసం చేసుకోవడమే ఏకైక మార్గం. ఒకప్పుడు బిఆర్ఎస్‌కు అండగా నిలిచిన గ్రామీణ, వెనుకబడిన వర్గాలు, తటస్థ ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు పక్కా ప్రణాళిక అవసరం. బిఆర్ఎస్ నాయకత్వం రెస్ట్ మోడ్‌లో ఉందనే భావన ప్రజల్లో ఉన్నప్పుడు, ఆ ఖాళీని బీజేపీ తన నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా భర్తీ చేయాలి. కేవలం హిందూత్వ ఎజెండా లేదా పార్లమెంట్ ఎన్నికల నాటి ఇమేజ్‌పైనే ఆధారపడకుండా, స్థానిక సమస్యలపై పోరాటం చేయాల్సి ఉంటుంది. అయితే ఈ మార్గం అనుకున్నంత సులువు కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ తన సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయి యంత్రాంగంతో బలంగా నిలబడింది. బిఆర్ఎస్ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో కాంగ్రెస్ సైతం తన మార్క్ చూపుతోంది. ఈ త్రికోణ పోటీలో బీజేపీ తన ప్రత్యర్థి కేవలం కాంగ్రెస్ మాత్రమేనని చాటిచెబుతూ, బిఆర్ఎస్ మిగిల్చిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి సమగ్రమైన సంస్థాగత నిర్మాణం చేపడితే తప్ప అనుకున్న లక్ష్యం సాధ్యం కాదు.రాబోయే రెండేళ్ల సమయం తెలంగాణ బీజేపీకి అత్యంత కీలకమైనది. పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధి దాటి, గల్లీ స్థాయి వరకు కమిటీలను బలోపేతం చేసుకోవడం, ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతలను ఆకర్షించడం మరియు ఓటర్లలో నమ్మకాన్ని కలిగించేలా ఏకీకృత నాయకత్వాన్ని తీసుకురావడం తక్షణ అవసరం. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, సానుభూతి రాజకీయాలను పక్కనబెట్టి అగ్రెసివ్ అప్రోచ్‌తో ముందుకు వెళ్తేనే తెలంగాణలో కమలం వికసించే అవకాశాలు మెరుగవుతాయి.



## రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు. సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.

**ప్రభుత్వ తరఫున పూర్తి సహకారం అందిస్తాం**

సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

**వర్షాకాల సమావేశాలు వాడివేడిగా సాగే సూచనలు**

ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ–బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.

## కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే



-మొదటిపేజీ తరువాయి

ఎలాంటి సమాచారం లేదు. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం. నాకు మంత్రి పదవి అనే ప్రచారంపై నాకు మాత్రం సమాచారం లేదు. అవన్నీ ఊహాగానాలే. అలాగే, కొండా సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించాం. సురేఖ విషయంలో అందరం మా వంతు ప్రయత్నం చేశాం. సురేఖ విషయంలో ఏఐసీసీ ఒప్పుకోలేదు అంటూ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని రేవంత్ నెరవేర్చారు. కుల సర్వే శాస్త్రీయంగా చేశాం. రాబోయే వంద రోజులు దేశవ్యాప్తంగా బీసీ హక్కుల గర్జన చేస్తాం. బీసీ హక్కుల కోసం జరిగే గర్జనను విజయవంతం చేయండి' అని పిలుపునిచ్చారు. మరోవైపు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బండి సంజయ్, అరవింద్, ఈటల, లక్ష్మణ్ బీసీల అంశంపై స్పందించాలి. అడిగితే పదవులు పోతాయని బీజేపీ బీసీ నేతలు భయపడుతున్నారా?. తెలంగాణలో బీజేపీ ఉండాలా వద్దా తేల్చుకోండి. కుల గణనలో దేశానికి రోల్ మోడల్‌గా ఉన్నాం. తెలంగాణ చేసిన కులగణనలో అన్ని విషయాలు పొందుపరిచాం. మేం పంపిన ఫైల్‌పై కేంద్రం ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదు. ఓబీసీల జనాభాను ఎందుకు లెక్కించడం లేదు? అని ప్రశ్నించారు.

## మామ గారి ఆస్తులు అమ్మకం..

**హైదరాబాద్ :** మేఘా.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. మనదేశంలోని ప్రధాన రాష్ట్రాల్లోనే కాదు.. ఏకంగా 20 దేశాలలో కార్యకలాపాలు సాగిస్తోంది. కొన్ని దశాబ్దల క్రితం ఒక సాధారణ పైపుల కంపెనీగా ప్రారంభమైంది మేఘా కంపెనీ. పిచ్చిరెడ్డి.. ఆయన మేనల్లుడు కృష్ణారెడ్డి ఈ కంపెనీని నిర్వహిస్తున్నారు.ముఖ్యంగాఇన్ఫ్రా రంగంలో ఈ కంపెనీ తిరుగులేని స్థాయిలో ఉంది. 2024 ఎన్నికలకు ముందు దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసిన కంపెనీల జాబితాలో ఈ సంస్థ రెండవ స్థానంలో ఉంది. కాళేశ్వరం.. పోలవరం హెడ్ వర్క్స్.. జోజిలా అండర్ టన్నెల్.. ఇంకా అనేక రకాల పనులను ఈ కంపెనీ చేపడుతోంది. కృష్ణారెడ్డికి ఇద్దరు కుమారులు. భార్య సుధా రెడ్డి కూడా వ్యాపారంలో ఉన్నారు. ఇటలీలో ఆయిల్ రిగ్గింగ్.. డిఫెన్స్ రంగంలో పరికరాల తయారీ.. ఇంకా అనేక విభాగాలలో కృష్ణారెడ్డి కుమారులు వ్యాపారాలు చేస్తున్నారు. సుధా రెడ్డి కూడా ఫ్యాషన్ ఐకాన్ గా ఉన్నారు. పిచ్చిరెడ్డికి వారసులు లేరు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. పైగా ఈ కంపెనీలో ఉన్న 43 శాతం వాటాను అమ్మాలని.. ఆ బాటను అమ్మితే వచ్చే డబ్బును ఇద్దరి కుమార్తెలకు సమానంగా పంచాలని.. 65 సంవత్సరాలకు మించిన వయసులో ఉన్న తాను హాయిగా రెస్ట్ తీసుకోవాలని పిచ్చి రెడ్డి అనుకుంటున్నట్టు తెలుస్తోంది.ఈ కంపెనీలో కృష్ణారెడ్డికి ప్రస్తుతం 51 శాతం వాటా ఉంది. మిగతా వాటాను కూడా కొనుగోలు చేస్తే కృష్ణారెడ్డి ఈ కంపెనీకి పూర్తిస్థాయిలో యజమానిగా మారిపోతారు. పిచ్చిరెడ్డి సంబంధించిన వాటాను కొనుగోలు చేయడానికి కృష్ణారెడ్డి అంతర్జాతీయ ప్రైవేట్ క్రెడిట్ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సమకూర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయం ప్రకారం ఈ డీల్ విలువ దాదాపు 15వేల కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఈ వాటా కొనుగోలు కోసం దాదాపు 6650 కోట్లను ప్రైవేటు ఇన్వెస్టర్ల నుంచి కృష్ణారెడ్డి సమీకరిస్తున్నట్టు సమాచారం.కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత నేషనల్ స్టాక్ ఎక్స్చేంజిలో లిస్ట్ చేయాలని కృష్ణారెడ్డి అనుకుంటున్నట్టు తెలుస్తోంది. తద్వారా కంపెనీ విలువ పెరుగుతుందని.. గ్లోబల్ వ్యాప్తంగా మరిన్ని ప్రాజెక్టులు చేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని కృష్ణారెడ్డి భావిస్తున్నారు.ఇన్ఫ్రా విభాగంలో తలనొప్పులు విపరీతంగా ఉంటాయి. ప్రాజెక్టులు తీసుకురావడం.. ప్రభుత్వాలతో మాట్లాడటం.. ఏజెన్సీలను ఒప్పించడం.. ఇంకా తెర వెనుక వ్యవహారాలను సాగించడం అంత ఈజీ కాదు. అయితే 65 ఏళ్ల వయసులో తాను ఈ స్థాయిలో ఇబ్బంది పడబోనని పిచ్చిరెడ్డి నిర్ణయించుకున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. పైగా ఇద్దరు కుమార్తెలకు సమానంగా ఆస్తులను పంచి.. విశ్రాంత జీవితాన్ని సుఖంగా గడపాలని పిచ్చిరెడ్డి అనుకుంటున్నారు.పిచ్చిరెడ్డి స్వస్థలం కృష్ణా జిల్లా డోకిపర్రు. ఆ గ్రామంలో అనేక రకాలుగా ఆయన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో ఆలయాలు కట్టించారు. విశ్రాంత జీవితం మొత్తం డోకిపర్రు లోనే గడపాలని ఆయన నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. అందువల్లే వాటాలు అమ్మి.. ఇద్దరు కుమార్తెలకు సమానంగా ఆస్తులు పంచి.. తన చేతిలో కొంతమేర నగదు ఉంచుకోవాలని పిచ్చిరెడ్డి భావిస్తున్నట్టు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి ఇన్ని రోజులపాటు పిచ్చిరెడ్డి.. కృష్ణారెడ్డి చేతుల్లో ఉన్న మేఘా కంపెనీ పూర్తిగా కృష్ణారెడ్డి చేతుల్లోకి వెళ్లిపోతుండడం నిజంగా వ్యాపార వర్గాలలో సరికొత్త చర్చకు దారితీస్తోంది. మరోవైపు నిధుల సమీకరణ క్రమంలో తన చేతిలో ఉన్న కీలక ప్రాజెక్టులను కేకేఆర్ అనే కంపెనీకి మేఘా విక్రయించబోతున్నట్టు తెలుస్తోంది.

# 'ఆ నలుగురు' దర్శకుడి కొత్త ప్రయోగం!

## భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్‌తో సినిమా..



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ్ మరో వినూత్న ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. 'ఆ నలుగురు', 'మధుమాసం', 'అందరి బంధువయా', 'ఆటగదరా శివా' వంటి వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఆయన, తాజాగా 'ఈ పాట కోరినవారు నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు' అనే హై-కాన్సెప్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'ఎ ఫర్‌బిడెన్ రాగ ఫ్రమ్ ఎ ఫర్‌బిడెన్ సాగా' అనేది దీనికి ఉప శీర్షిక. ఫిల్మోత్సవ్ బ్యానర్‌పై చంద్ర సిద్ధార్థ్ స్వయంగా నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.వీశీజఱవం ఇది కేవలం సినిమా మాత్రమే కాదని, భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత పొడవైన టైటిల్‌తో వస్తున్న తొలి చిత్రమని యూనిట్ చెబుతోంది. ప్రముఖ దివంగత దర్శక-రచయిత మదన్ అందించిన కథతో ఈ సినిమా రూపొందింది. మదన్ తన చివరి రోజుల్లో ప్లాన్ చేసిన ఈ కథాంశంపై చంద్ర సిద్ధార్థ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒకప్పుడు మదన్ అందించిన కథతోనే 'ఆ నలుగురు' వంటి క్లాసిక్ చిత్రాన్ని తీసిన చంద్ర సిద్ధార్థ్, ఇప్పుడు మరోసారి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేశారు. ఈ చిత్ర కథాంశం అత్యంత ఆసక్తికరంగా సాగుతుంది. ప్రతిరోజూ రాత్రి సరిగ్గా పదిన్నర గంటలకు ఒక నిర్దిష్ట రేడియో స్టేషన్ నుంచి ఒకే పాట ప్రసారమవుతూ ఉంటుంది. ఆ పాటను నెమలిపాలెం నుండి రమ, జ్యోత్స్న, నందు, మురళి, కబీర్, ఢోల్ రవి మొదలగువారు కోరుతుంటారు. ఈ విభిన్నమైన కాన్సెప్ట్ ఆధారంగానే సినిమా టైటిల్‌ను పెట్టడం విశేషం. కేవలం వినోదం మాత్రమే కాకుండా, ఇది తెలుగు తెరపై వస్తున్న మొట్టమొదటి మిస్టరీ మ్యూజికల్ చిత్రం కావడం మరో ప్రత్యేకత. సౌండ్ థెరపీ, న్యూరోసైన్స్, బ్రెయిన్ మ్యాపింగ్, జ్ఞాపకాలు, మానవ మెదడుకు, ధ్వనికి మధ్య ఉన్న సంబంధం, అపరాధ భావన వంటి సరికొత్త అంశాలను మేళవించి దర్శకుడు ఈ మిస్టరీ కథనాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంతో హర్ష హీరోగా టాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. ఆయన సరసన అమైరా గోస్వామి కథానాయికగా నటిస్తుండగా, సుజనా రెడ్డి, ఇనాయా సుల్తానా, రవివర్మ అనిరుధ్ శ్రీవాస్తవ, అశోక్‌వర్ధన్, రేఖా నిరోషా, సన్నీ, గిరి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రంలో సంగీతానికి అత్యంత ప్రాధాన్యత ఉండటంతో జే రెక్స్ అందించిన బాణీలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ సినిమాకు కథ: మదన్, సంగీతం: జే రెక్స్, పాటలు: చంద్ర సిద్ధార్థ్, మాటలు: పులగం చిన్నారాయణ, ఆర్ట్: అంజి కొయ్యల, సినిమాటోగ్రఫీ: సామ్ సుప్రీత్, ఎడిటింగ్: బొబ్బిలి భానుప్రకాశ్, గిరిధర్, సహ నిర్మాతలు: అగస్త్య మంజు, సాగర్, మహి, సమర్పణ: వై.వి.సత్యనారాయణ రాజు అందించగా, స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతలను చంద్ర సిద్ధార్థ్ స్వయంగా నిర్వర్తించారు. విభిన్నమైన కథాంశాలతో ప్రయోగాత్మక చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ వినూత్న ప్రయత్నం ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.



# 18 ఏళ్ల సినీ ప్రయాణం.. అభిమానులకు నాని స్పెషల్ ప్రామిస్, 'ది ప్యారడైజ్' క్లిప్ వైరల్

టాలీవుడ్‌లో ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా తన స్వశక్తితో ఎదిగి స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కథానాయకుల్లో నేచురల్ స్టార్ నాని ఒకరు. సహజమైన నటన, విభిన్నమైన కథల ఎంపిక, తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా నిర్మాతగానూ తన అభిరుచిని చాటుకుంటున్న నాని.. తాజాగా తన సినీ ప్రయాణంలో మరో కీలక మైలురాయిని పూర్తి చేసుకున్నారు. నాని సినీ రంగ ప్రవేశం చేసి తాజాగా 18 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పోస్టులు, ఎడిట్స్, వీడియోలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. నాని కెరీర్‌లోని కీలక చిత్రాలను గుర్తు చేసుకుంటూ.. ఆయన సాధించిన విజయాలను సెలబ్రేట్ చేశారు. ఎలాంటి గాడ్‌ఫాదర్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టి.. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత హీరోగా మారి నేచురల్ స్టార్‌గా ఎదిగిన నాని ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచింది. వరుస విజయాలతో పాటు వైవిధ్యమైన సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు. తన 18 ఏళ్ల సినీ ప్రయాణంపై నాని కూడా సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 18 ఏళ్లు పూర్తవడంతో సినిమాల్లో తాను ఇప్పుడు పెద్దవాడినయ్యాననే భావనను సరదాగా వ్యక్తం చేశారు. సాధారణంగా 18 ఏళ్లు దాటితే అడల్ట్ అంటారు కదా.. అదే విధంగా టాలీవుడ్‌లో కూడా తనకు 18 ఏళ్ల వయసు వచ్చినట్లుగా నాని సరదాగా చెప్పుకొచ్చారు.అయితే ఈ సందర్భంగా ఆయన చేసిన మరో కామెంట్ అభిమానులను మరింతగా ఆకట్టుకుంది. ఇన్నేళ్లుగా తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమను ఎప్పటికీ తేలికగా తీసుకోనని నాని స్పష్టం చేశారు. తన కెరీర్‌లో అభిమానుల పాత్ర ఎంతో కీలకమనే విషయాన్ని నాని మరోసారి గుర్తు చేసుకున్నారు. తనపై ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న ప్రేమను తాను ఎప్పుడూ అలుసుగా తీసుకోలేదని.. భవిష్యత్తులోనూ తీసుకోనని ప్రామిస్ చేశారు. 18 ఏళ్ల కెరీర్‌ను పూర్తి చేసుకున్న సందర్భంగా నాని చేసిన ఈ మాటలు అభిమానులకు బాగా కనెక్ట్ అయ్యాయి. స్టార్ హీరోగా ఎదిగిన తర్వాత కూడా అభిమానుల ప్రేమకు ఇంత విలువ ఇస్తూ మాట్లాడటంతో సోషల్ మీడియాలో ఆయనపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఇక తన 18 ఏళ్ల సినీ ప్రయాణానికి సంబంధించిన ఈ ప్రత్యేక సందర్భాన్ని నాని తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్'కు సంబంధించిన క్లిప్‌తో పంచుకోవడం మరింత ఆసక్తిని పెంచింది. సినిమా నుంచి షేర్ చేసిన ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది.



# 'లెనిన్' హీరోయిన్‌కు మోహన్‌లాల్ సినిమా ఛాన్స్.. 'ఆపరేషన్ గంగ'తో మాలీవుడ్ ఎంట్రీ!

ఈ ఏడాది టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్న సినిమాల్లో 'లెనిన్' కూడా ఒకటిగా నిలిచింది. అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ చిత్రం ఇద్దరి కెరీర్‌లోనూ కీలకంగా మారింది. చాలాకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, భాగ్యశ్రీలకు ఈ సినిమా మంచి కంబ్యాక్‌ను అందించింది. ముఖ్యంగా ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే తన అందం, నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'లెనిన్' తర్వాత ఆమెకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు వస్తాయని భావించిన సమయంలోనే ఈ బ్యూటీ మరో భారీ ప్రాజెక్ట్‌ను సొంతం చేసుకున్నారు. అది కూడా మాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో మోహన్‌లాల్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కావడం విశేషం. మోహన్‌లాల్ హీరోగా తెరకెక్కనున్న భారీ చిత్రం 'ఆపరేషన్ గంగ'లో భాగ్యశ్రీ బోర్సే కీలక పాత్రలో నటించనున్నట్లు తాజాగా మేకర్స్ ప్రకటించారు.. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ద్వారా ఆమె మలయాళ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే 'లెనిన్'తో తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకున్న భాగ్యశ్రీ.. ఇప్పుడు మోహన్‌లాల్ లాంటి సీనియర్ స్టార్‌తో కలిసి నటించే అవకాశం దక్కించుకోవడంతో ఆమె కెరీర్‌కు ఇది మరో కీలక మలుపుగా మారనుంది.అయితే సినిమాలో ఆమె పోషించబోయే పాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. దీంతో మోహన్‌లాల్‌తో ఆమె స్క్రీన్ షేర్ చేసుకునే విధానం ఎలా ఉంటుంది? ఆమె పాత్ర కథలో ఎంత కీలకంగా ఉండబోతోంది? అనే ఆసక్తి నెలకొంది.

# ఇండస్ట్రీ మారాలంటే ప్రేక్షకులు మారాలి..

## 'పెద్ది' వివాదంపై తాప్సీ కామెంట్స్!



భారతీయ సినిమాలలో మహిళలను వస్తువులుగా చూపించడంపై నటి తాప్సీ పన్ను కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం దర్శక-నిర్మాతలు మాత్రమే కాకుండా, ప్రేక్షకులు కూడా ఈ ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. 'పెద్ది', 'టాక్సిక్' వంటి చిత్రాలపై వస్తున్న విమర్శల నేపథ్యంలో తాప్సీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒక ఇంటర్వ్యూలో తాప్సీ మాట్లాడుతూ.. ప్రేక్షకులు కోరుకుంటున్నదే మేము ఇస్తున్నాము అనే వాదనను చిత్ర పరిశ్రమ తరచుగా తెరపైకి తెస్తుందని చెప్పారు. జనాలు ఏది కోరుకుంటే అది ఇవ్వకపోతే డబ్బులు ఎలా వస్తాయని మేకర్స్ భావిస్తారని, ఈ ఆలోచనా విధానం వల్ల అసలు కళ, నైపుణ్యం వెనుకబడిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం నటులు, దర్శకులు మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేరని, సోషల్ మీడియాలో ప్రేక్షకులు వ్యవహరించే తీరు ఈ సంస్కృతి కొనసాగడానికి కారణమవుతోందని ఆమె విమర్శించారు. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, కొందరు మాత్రం ఆ చిత్రాలలోని ఫోటోలను జూమ్ చేయడం, వీడియోలలో విచిత్రమైన కోణాలను ఉపయోగించి వైరల్ చేయడం వంటి పనులకు పాల్పడుతున్నారని తాప్సీ గుర్తుచేశారు. దీనివల్ల సోషల్ మీడియాలో అలాంటి కంటెంట్‌కు ఆదరణ ఉందని మేకర్స్‌కు సంకేతాలు వెళ్తున్నాయని చెప్పారు. కోవిడ్ మహమ్మారికి ముందు భారతీయ సినిమా మంచి పురోగతిని సాధించి ప్రపంచ స్థాయి చిత్రాలతో పోటీ పడిందని, అయితే ఇప్పుడు మళ్లీ పరిశ్రమ వెనకడుగు వేస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై చిత్రనిర్మాతలు చివరికి బాధ్యతంతా ప్రేక్షకులపైనే నెట్టేస్తారని, ఆ సమయంలో నటుల దగ్గర ఎలాంటి సమాధానం ఉండదని తాప్సీ వాపోయారు. ఈ పోరాటంలో నటులు ఒంటరివారైపోతారని, కేవలం ప్రేక్షకులు మాత్రమే తమకు సహాయం చేసి ఈ యుద్ధంలో గెలిపించగలరని ఆమె పేర్కొన్నారు. కాగా, రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ పాత్రపై వచ్చిన విమర్శలు, యష్ చిత్రం 'టాక్సిక్' లో మహిళల చిత్రీకరణపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిన తరుణంలో తాప్సీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com